# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 13, సెప్టెంబర్ 2023 16 పేజీలు


## మెడికల్ కళాశాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేద్దాం



2లో...

### ఉద్యమాన్ని మలుపు తిప్పిన

# సకల జనుల సమ్మె

2 లో..



**సమ్మెకు ఊపిరి పోసింది సింగరేణి కార్మికులు**

**45 రోజుల సమ్మెతో కదిలి వచ్చిన ఢిల్లీ**

**నల్ల సూర్యుల అలుపెరగని పోరాటం**


**నేటికీ పది సంవత్సరాల చరిత్ర**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో ప్రధానమైన ఘట్టం సకల జనుల సమ్మె అని చెప్పవచ్చు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు జరిగాయి. అందులో ప్రధానంగా సకల జనుల సమ్మె. ఈ పోరాటంలో అప్పటి తెలంగాణ ప్రాంతంలోని అన్ని సంఘాలు, ఇందులో ఒకటి కాదు.. అసలు ఈ సకల జనుల సమ్మె అని పోరాటాన్ని రూపకల్పన చేసిన తెలంగాణ ఉద్యమకారులు కూడా ఇంత పెద్ద మొత్తంలో తెలంగాణ ప్రాంతంలోని కోట్లాది మంది ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొంటారని ఊహించి ఉండరు అనిపిస్తుంది.

### మాఫీ నిధులను దారి మళ్ళిస్తున్న

# బ్యాంకులు




**బకాయి వడ్డీలు చెల్లిస్తేనే మాఫీ నిధుల చెల్లింపులు**

**అయోమయంలో అన్నదాతలు**

**మళ్లీపోతున్న మాఫీ నిధులు**

**సమగ్ర సమాచారం లేదని చేతులెత్తేస్తున్న బ్యాంకర్లు**

2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం వ్యవసాయ రైతంగానికి ఉపశమనం కల్పించాలనే బృహత్కార లక్ష్యంతో రుణమాఫీకి పచ్చజెండా ఊపితే బ్యాంకర్లు మాత్రం వాత పెట్టి వెన్న పూస్తున్నారు. దశాబ్ద కాలం నాటి వడ్డీబకాయిలు చెల్లిస్తేనే మాఫీ నిధులు జమ చేస్తామని తేల్చి చెప్తున్నారు.



2 లో..

### రెండు బైపాస్‌లలు అవెన్యూ, విభాగినీ ప్లాంటేషన్

# పనులు త్వరగా పూర్తి చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రెండు బైపాస్‌లలో 15 కిలోమీటర్ల మేర అవెన్యూ, విభాగినీ ప్లాంటేషన్ పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.

### ప్రశాంత వాతావరణంలో

# పండుగలు నిర్వహించుకోవాలి




జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఇద్-మీల్‌ద్ ఉన్నబి పండుగ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు.

2 లో..

# ఉద్యమాన్ని మలుపు తిప్పిన సకల జనుల సమ్మె

మొదటి పేజి తురువాయి..

ఎందుకంటే ఈ సమ్మెలో పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో పాల్గొన్నారు. ఆలయ ప్రతి కులం వారు ఈ సమ్మెలో పాల్గొని మద్దతు ప్రకటించారు. గోదావరిఖని ప్రాంతంలో అయితే కులాల వారిగా ప్రతీ రోజూ చౌరస్తాకు తెలంగాణ రాష్ట్ర సాధనకు మద్దతు అని ఒక బ్యానర్ ఫ్లెక్సీ తో డప్పుచప్పుల్లతో లేదా బ్యాండ్ మేళంతో యువకులు ఆనందంగా డ్యాన్స్ లతో ఆటలతో పాటలతో వారి వారి బస్తీల నుంచి చౌరస్తా వరకు ప్రదర్శనలు ఇలా ప్రతీ రోజూ కనీసం పది నుంచి ఇరవై వరకు వచ్చి సకల జనుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మె అంటే ఒక మైలు రాయి, ఉద్యమం మొదలైన 1969 నుంచి మలి దశ ఉద్యమం మొదలైన తెలంగాణ రాష్ట్రం సాధించిన నాటి వరకు అధికారికంగా దాదాపు 1200 మంది విద్యార్థి, యువకులు తమ ప్రాణాలను బలిదానం చేశారు. ఇంతటి పోరాట చరిత్ర కలిగిన తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మె అత్యంత గొప్ప చరిత్రను సువర్ణ అక్షరాలతో రాశారు సింగరేణి కార్మికులు.

**సకల జనుల సమ్మె - సింగరేణి కార్మికులు...** తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో సింగరేణి కార్మికులు ఘనమైన చరిత్ర నిలిపారు. చారిత్రక పోరాటం చేసి దేశ రాజధాని నగరమైన ఢిల్లీ నగరంలో ప్రధాన లీడర్లను కదిలించారు. తెలంగాణ రాష్ట్రం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టకుంటే ఢిల్లీ అంధకారంలో ఉండాల్సి వస్తుందని అప్పటి ఢిల్లీలోని మంత్రులు, ప్రధాన మంత్రి లాంటి పెద్దలందరూ ఆలోచన చేసే దశకు సింగరేణి కార్మికులు నల్ల సూర్యులు, సకల జనుల సమ్మెకు తీసుకు వచ్చారు. సెప్టెంబర్ 13వ తేదీ నుంచి మొదలైన సకల జనుల సమ్మె కార్మికులందరూ ఒకే మాట ఒకే బాట ఏ నాయకుడు చెప్పితేనో కాదు సమ్మెలోకి దిగింది. మా తెలంగాణ మాకు కావాలి ఇస్తారా లేదా ఇదే డిమాండ్ కరాజ్మికులకు జీతాలు పెరగాలని చేసిన సమ్మె కాదు. ఆత్మ గౌరవం కోసం అమాయక విద్యార్థులు, యువకులు బలి అవుతుంటే రాజకీయ నాయకులు చోద్యం చూస్తున్నారు. ఇంకా ఎంత మంది తల్లులు తమ బిడ్డలను బలి ఇవ్వాలని సింగరేణి నల్ల సూర్యులు ఒక నిర్ణయం తీసుకొని పోరాటం చేశారు. ఈ పోరాటంలో అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు స్వచ్ఛందం సంస్థలు ఇలా రాస్తూ పోతే రామాయణం. వింటూ పోతే ఒక భారతం ఇది. తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన పోరాటం ఈ పోరాటాన్ని విచ్ఛిన్నం చేయడానికి కోవర్టులు కూడా వచ్చారు. వచ్చిన వాడు చెప్పుదెబ్బల పాలవుతారని మన నల్లసూర్యులు మంచి మాటగా చెప్పారు. ఎంత విద్రోహి అయిన వాడు కూడా ఒక తల్లికి కొడుకు కాదా వారు కూడా ఇది న్యాయమైన పోరాటం అని గ్రహించారు. చివరకు కోవర్టులు కూడా సకల జనుల సమ్మెకు ద్రోహం చేయడం సరికాదని, తెలంగాణ రాష్ట్ర పోరాటంలో నిలిచారని చెప్పవచ్చు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటాలలో సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన కార్మికులది నిజంగా ఘనమైన చరిత్రని చెప్పాల్సి వస్తే చెప్పాల్సిందే. ఎందుకంటే సకల జనుల సమ్మె అంటే సింగరేణి కార్మికుల సమ్మెతో మొదలైంది. సింగరేణి కార్మికుల సమ్మె విరమణతో సమెమ విజయవంతంగా ముగిసింది. సకల జనుల సమ్మె సెప్టెంబర్ 13వ తేదీ నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు నిరవధికంగా 35 రోజుల పాటు కొనసాగింది. అంటే దాదాపు 35 రోజుల నిరవధిక సమ్మెతోపాటు మధ్య మధ్యలో టోకెన్ సమ్మెలు అంటే ఉద్యమాన్ని తీవ్ర తరం చేయడానికి జరిగిన ఒక రోజు అంటే 24గంటల సమ్మె కొన్ని సందర్భాలలో 48 గంటల పాటు సమ్మె ఇలా ఎప్పుడు అంటే అప్పుడు ఎంత అంటే అంత తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిలుపు ఇస్తే అది ఒక అధికార జీవో ప్రకారం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులే కాదు వారి వారి కుటుంబ సభ్యులకు కూడా తెలంగాణ ఉద్యమకారులం ధన్యవాదాలు తెలపాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే కార్మికుల భార్యలు కానీ, తల్లులు కానీ ఇక మా పిల్లల బలిదానాలు ఆగాలంటే ఈ పోరాటం జరగాలని స్వాగతించారు. కార్మికుల న్యాయమైన సమ్మెను ఆ తల్లులు కూడా పూర్తిగా పరోక్షంగా సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తెలంగాణ ఆడ బిడ్డలు పవిత్రంగా ఆడుకునే సద్దుల బతుకమ్మలు కూడా ఆవేదనతో ఆడుకున్నారు. తెలంగాణ ప్రాంతంలో అత్యంత ముఖ్యమైన పండుగ దసరా. ఈ దసరా బతుకమ్మ పండుగలు కూడా సకల జనుల సమ్మె కాలంలో జరుపుకున్నారు. ఇందులో ఎంతో మంది ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో వారికే తెలుసు. అయిన మొక్కవోని ధైర్యంతో నల్లసూర్యులు వారి కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం కోసం సంతోషంగా పండుగలు నిర్వహించుకున్నారు. అదే మన ఘనత అని చెప్పుతారు.

**నిజంగా నల్లసూర్యలకు ధన్యవాదాలు...**

**కెంగర్ల మల్లయ్య టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**



తెలంగాణ ఉద్యమ కాలంలో రేపు బొగ్గు బాయిలు బంద్ పెట్టాలి అంటే తెల్ల వారే సరికి బాయిలు బందు ఉండేది. ఒక్కటి కాదు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అండర్ గ్రౌండ్ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు మొత్తం దాదాపు 64వేల మందికార్మికులు 24అంటే 24గంటలు, 48 అంటే 48గంటలు బొగ్గు బాయిల నుంచి ఒక్క బొగ్గు పెళ్ల కూడా రాలేదు. సింగరేణి కార్మికులు అంత క్రమశిక్షణతో పోరాటం చేయడం వల్లనే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం సాధన సాధ్యమయింది. సింగరేణి కార్మికులు వారి బాధ్యతలు వారు నూటికి నూరు శాతం క్రమశిక్షణతో పోరాటం చేయడం నిజంగా కార్మిక వర్గానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని గణేష్ ఉత్సవాలను, ఇద్ –మీలాద్ ఉన్నబి పండుగను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ మాధ్యమాలలో సోషల్ మీడియా ద్వారా వచ్చే వదంతులను నమ్మకుండా సంబంధిత పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవ కమిటీ సభ్యులు నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం శోభాయాత్ర వరకు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బంధీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్‌లో అవసరమైన రోడ్డు మరమత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మట్టి గణపతులను పూజించాలని, పర్యావరణానికి హాని కలిగిచే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలను పెట్టుకోకపోవడం మంచిందని అన్నారు. గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించాలని చెప్పారు. మీలాద్ ఉన్ నబీ పండుగను కూడా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, అదనపు ఎస్పీ ప్రభాకర్, ఆర్డీవోలు, డిఎస్పీలు మున్సిపల్ కమిషనర్స్, జిల్లా అధికారులు, పోలీస్ అదికారులు, వివిధ ప్రాంతాల ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# దారి మళ్ళిస్తున్న బ్యాంకులు

మొదటి పేజీ తరువాయి

ఇదేమిటని కొంతమంది రైతులు ప్రశ్నిస్తే బకాయి వడ్డీలను పూర్తిగా చెల్లిస్తే తిరిగి మాఫీ నిధులను మీ ఖాతాల్లో జమ చేస్తామని నిర్మొహమాటంగా తేల్చి చెపుతుండటంతో వ్యవసాయ రైతాంగం దిక్కుతోచని స్థితిలో సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం బ్యాంకర్ల తప్పిదాలతో అనేక గందర గోళ పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. వాస్తవంగా రుణమాఫీ నిధులను సెప్టెంబర్ రెండో వారంలోపు రైతుల ఖాతాలో జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఇది ఇలా ఉంటే ఏ రైతు డిసెంబర్ 11, 2018లోపు రుణమాఫీ కింద అర్హత సాధించారో స్పష్టమైన జాబితాలు తయారు చేయాలని పలుమార్లు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి క్షేత్రస్థాయిలోని బ్యాంకుల సిబ్బందికి మార్గదర్శకాలను జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. బ్యాంకుల్లో చేసిన తప్పిదాలతో అనేక మంది రైతుల రుణమాఫీ నిధులు తిరిగి వెళుతున్నాయే తప్ప రైతుల ఖాతాల్లో జమకు నోచుకోక అనేక మంది రైతులు రుణమాఫీ నిధుల కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగుతున్న పట్టించుకొని నాధుడే కరువయ్యారని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణమాఫీకి ఎంతమంది అర్హత సాధించారో, సదరు రైతుల వివరాలు, ఖాతాల వివరాలను, ఆధార్ కార్డు వివరాలను నివేదించాలని ఆదేశాలు జారీ చేసిన తప్పుడు గణాంకలతో కూడిన వివరాలను పంపడంతో పాటు రైతుల వివరాలను సైతం పూర్తిగా సేకరించి పంపకుండా చేతులు దులుపుకున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు రైతుల రుణమాఫీ జాబితాలు పంపే సమయంలో బ్యాంకు ఖాతాలు ఒక రకంగా మాఫీ నిధులు జమ అయ్యే సందర్భంలో మరో ఖాతాలు ఉండడంతో మాఫీ నిధులు జమకు నోచుకోక అనేక మంది రైతులవి తిరిగి వెళ్ళిపోతున్నాయి. గత 25 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల ఆలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో తీవ్ర గందరగోళ వాతావరణమునకు దారి తీస్తుంది. రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు. మళ్లీ లోన్ ఇచ్చేటప్పుడు పాత అకౌంట్ క్లోజ్ చేసి, కొత్త అకౌంట్ మీద లోన్ ఇవ్వడం, కొంతమంది రైతుల అకౌంట్లు ఇన్ యాక్టివ్ కావడంతో ఈ సమస్య ప్రధానంగా తలెత్తింది. దీంతో డబ్బులు జమకాక రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా రెన్యూవల్ చేసుకుంటే ఎన్నేండ్లయిన అకౌంట్‌లు యాక్టివ్‌గా ఉంటాయి. ఇలా కూడా చాలా మంది అకౌంట్లు కోజ్ అయ్యాయి. దీనికి తోడు రైతుబంధు తరహాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా బ్యాంకర్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది.

## రెండు బైపాస్‌లలో అవెన్యూ, విభాగినీ ప్లాంటేషన్

# పనులు త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

మంగళవారం సాయంత్రం రెండో బైపాస్ రోడ్డులో ప్లాంటేషన్ పనులను జిల్లా కలెక్టర్ మున్సిపల్, పంచాయితీ రాజ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చాల వరకు ప్లాంటేషన్ పనులు పూర్తి అయినందున పెండింగ్ పనులను యుద్ద ప్రాతిపదిక పూర్తి చేయలన్నారు. రగుడు జంక్షన్ నుంచి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు ప్లాంటేషన్, మానిటరింగ్ పనులను మున్సిపల్ అధకారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల వెంకటపూర్ కూడలి వరకు ప్లాంటేషన్ మానిటరింగన పనులను పంచాయితీ రాజ్ అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ పెర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలోని రెండు పడక గదుల ఇండ్ల వెనుక బాగంలో 20 ఎకరాలలో సిద్ధం చేస్తున్న మోడల్ లే అవుట్ డెవలప్మెంట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. తరువాత జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వెంట మున్సిపల్ కమిషనర్ అయాజ్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారీ, డిఈఈ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి**

**- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు సాధ్యమని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. రానున్న




సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని చట్టాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించి అవగాహన కల్పించేందుకు కమీనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఎన్నికల శిక్షణ సమావేశాన్ని కమీషనరేట్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, దానికి అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని సిపి అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల నియమావళి అందుబాటులోకి వస్తుందని, అధికారులంతా ఎన్నికల నియమావళికి లోబడి పని చేయాల్సి ఉంటుందని, మొదటిసారి ఎన్నికల డ్యూటీ చేస్తున్నటువంటి అధికారులు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో గల అంశాలపై, ఎన్నికల బందోబస్తు, ఎన్నికల ప్రవర్తన నియామవళి, సిబ్బంది మోహరింపు, కేంద్ర బలగాలతో సమన్వయం తదితర అన్ని అంశాలపై పోలీసు అధికారులకు స్పష్టత ఉండాలని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో వారం రోజుల పాటు పోలీసు అధికారులకు, ఆ తరువాత ఎఎస్ఐ, హెచ్‌సి, పిసిలకు ఎన్నికల సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, ఎఆర్ అడిషనల్ డిసిపి రియాజ్ ఉల్ హక్, రెండు జిల్లాలకు సంబంధించిన ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేద్దాం

మొదటి పేజి తురువాయి..

**- ఈనెల 15న వర్చువల్ ద్వారా రాష్ట్రంలోని 9 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త** కరీంనగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను ఈ నెల 15న వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నరని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రపంచానికి అన్నం పెట్టె రైతులనే కాదు వైద్యాన్ని అందించే డాక్టర్లను కూడ ఆందించగలదని నిరూపించేలా రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకప్పుడు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటే గగనంగా ఉండే తెలంగాణలో మెడికల్ కళాశాల ఏర్పాటు అసంభవం అనట్లుగా ఉండేదని, రాబోయే రేపటి తరానికి ఆస్తిగా నిలిచే విద్యార్థుల కలను సాకారం చేస్తూ వారికి బంగారు భవిష్యత్తునందించే దిశగా రాష్ట్రంలోని జిల్లాలలో ప్రైవేటు మెడికల్ కళాశాలలు ఉన్న పేద విద్యార్థికి ఓ కలగా ఉండే వైద్య విద్యను సాకారం చేసేలా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 15 ప్రారంభించనున్నందున జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన దాదాపు 25వేల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులతో, ఎన్‌సిసి, ఆర్మీ ట్రైనింగ్ సెంటర్‌ల విద్యార్థులతో రేకుర్తి నుండి మెడికల్ కళాశాల వరకు భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులను కళాశాల నుండి తీసుకురావడం నుండి కార్యక్రమం ముగిసిన తరువాత తిరిగి తీసుకువేళ్లే బాధ్యత ఆయా కళాశాలలే తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, కలెక్టర్ డాక్టర్ బి.గోపి, సిపి సుబ్బరాయుడు, చోప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, టౌన్ ఎసీపీ నరేందర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రుద్రరాజు, డిఆర్డిఓ శ్రీలత, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, వివిధ కళాశాల యాజమాన్యాలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నన్ను ఆదరించండి.... మీకు అండగా ఉంటా

**- మాజీ ఎమ్మెల్యే విజయ రమణరావు**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల ప్రజలు నన్ను ఈసారి ఎమ్మెల్యేగా ఆదరించండి.... మీకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే విజయ రమణరావు పేర్కొన్నారు. ఓదెల మండల కేంద్రంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్ఞన్న అనే నినాదంతో ఓదెల జగదాంబ సెంటర్ నుండి టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ.... మంగళవారం సాయంత్రం ఓదెలలో పాదయాత్ర కొనసాగించగా ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూ పంపిణీ అని చెప్పి తీవ్రంగా మోసం చేసిందని, అలాగే ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ ను ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తివేసే పబ్బం గడపుతుందని, దళితులకు సంబంధించిన రుణాలను కూడా సకాలంలో మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అవినీతి అరాచకాలకు చరమగీతం పాడి పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, నిత్యావసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో గోపతి సదయ్య, చింతం కుమారస్వామి, చీకట్ల మొండయ్య, నాగపూరి రవి, మీనుగు సంతోష్, గడిగొప్పుల సంతోష్, అప్పని కుమారస్వామి, క్యాతం వెంకన్న, తీర్థాల వీరన్న, రాపల్లి రాజయ్య, గొర్ల శ్రీనివాస్, గడిగొప్పుల నరేష్, చెరుకు మహేష్, పడాల రాజు, రాగిడి రవీందర్ రెడ్డి, ఆవుల ముత్తయ్య, అంబాల కొమురయ్య, గోశిక రాజేశం, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులే పట్టించుకోకపోతే సమస్యల పరిష్కారానికి నోచుకునేదెట్లా ...?

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకులే పట్టించుకోకపోతే సమస్యలు పరిష్కారానికి నోచుకునేదెట్లా అనే అభిప్రాయాలు మంగళవారం పాలకుర్తి మండల సర్వసభ్య సమావేశం జరిగిన తీరును చూసిన తరువాత ఉత్పన్నమయ్యింది. ప్రతి మూడు నెలలకోసారి మండల సర్వేసభ్య సమావేశం జరగడం ఆనవాయితీ. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు కార్యక్రమానికి విధిగా హాజరు కావాల్సి ఉంటుంది. గ్రామాల వారిగా పెండింగ్ సమస్యలను సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఈ సమావేశంలో చర్చించి, అధికారుల ద్వారా పరిష్కారానికి ప్రయత్నించడం జరుగుతుంది. అధికారులు సమావేశానికి గైర్హాజరైతే గగ్గోలు పెట్టే ప్రజాప్రతినిధులు తామే సమావేశానికి గైర్హాజరైతే మరి సమస్యలు పరిష్కారానికి ఎలా నోచుకుంటాయి. మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి మొత్తం 19 మంది సర్పంచ్‌లు ఉన్నప్పటికీ కేవలం నలుగురు సర్పంచ్‌లు మాత్రమే హాజరవ్వడం జరిగింది. బామ్లా నాయక్ తండా సర్పంచ్ రాజు నాయక్, పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్, రాణాపూర్ సర్పంచ్ ఆడేపు శ్రీనివాస్, రామారావుపల్లి సర్పంచ్ షేర్ల లక్ష్మీపతి మినహా మిగతా సర్పంచ్‌లు ఎవరూ కూడా సమావేశానికి హాజరు కాలేదు. మరి ఎప్పుడూ గైర్హాజరు అయ్యే ఎంపిటిసిలు మాత్రం ఎందుకో మరి ఈ సమావేశానికి మాత్రం హాజరయ్యారు. ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వైస్ ఎంపిపి ఎర్రం స్వామితోపాటు కన్నాల ఎంపిటిసి అతిఖ్, కొత్తపల్లి ఎంపిటిసి ప్రియాంక, పాలకుర్తి సర్పంచ్ దుర్గం కుమార్ హాజరయ్యారు. గ్రామాల్లో ఇంకా అనేక సమస్యలున్నాయి. ఎన్నికల సీజన్ కావడంతో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశ పడుతున్నారు. అటు రేషన్ కార్డుల సమస్య, ఇటు డ్రైనేజీ సమస్యలు, సీజనల్ వ్యాధుల సమస్యలు, రోడ్ల దుస్థితి, పాఠశాలల పని తీరు వంటి అనేక సమస్యలపై చర్చించాల్సి ఉన్నప్పటికీ మరి సర్పంచ్ గైర్హాజర్‌తో కొంత ఆశించిన మేరకు సమావేశం ఫలప్రదం కాలేదనేటువంటి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సమావేశానికి హాజరైన మండల కో ఆప్షన్ మెంబర్ సర్వర్ అటు మిషన్ భగీరథ నీరు రావడం లేదని, బసంతనగర్‌లో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ ఏక్షణంలోనైనా కూలిపోయే అవకాశం ఉందని, అలాగే బసంతనగర్ నుంచి ఈసాలతక్కళ్లపల్లికి వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి భయంకరంగా ఉందని సమావేశంలో ప్రస్తావించారు. మరి వచ్చే సమావేశానికైనా ప్రజా ప్రతినిధులు తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించి, సమావేశానికి హాజరై సమస్యల పరిష్కారానికై కృషి చేస్తారని ఆశిద్దాం.

# అంగన్‌వాడీల సమ్మెపై అధికారుల నిర్బంధం

పాలకుర్తి, ప్రభాతవార్త.

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసేందుకు సిద్ధమవుతుండటంతో అధికారులు వారి పట్ల నిర్బంధంగా వ్యవహరిస్తున్నారు. బసంతనగర్ వేంనూర్ సెక్టార్‌కు చెందిన అంగన్‌వాడీ టీచర్లు సమ్మె చేసేందుకు ఇటీవల పాలకుర్తి తహశీల్దార్‌కు మెమోరండం ఇవ్వడం జరిగింది. తమ సమస్యల పరిష్కారానికి నోచుకోవాలని డిమాండ్ చేస్తూ వారు సమ్మెకు పూనుకున్నారు. అయితే వీరు పాఠశాలలు మూసివేసి, సమ్మె చేస్తే తమకు చెడ్డ పేరు వస్తుందని అధికారులు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల కంటే ముందుగానే గ్రామాలకు చేరుకొని అంగన్‌వాడీ సెంటర్ల వద్ద తిష్ట వేస్తున్నారు. ఆయాలకు ఫోన్లు చేసి పాఠశాలల సమయాని కంటే అంగన్‌వాడీ సెంటర్లను తెరిపించి, ఆయాలతో కూడా కలిసి విద్యార్థుల ఇండ్ల వద్దకు వెళ్లి పిల్లలను సెంటర్లకు తరలిస్తున్నారు. అంగన్‌వాడీల పని వేళలు ముగిసే వరకు విధిగా ప్రత్యేక కుర్చీలు వేసుకొని సెంటర్‌లోనే కూర్చుంటున్నారు. సమ్మె చేసేందుకు వీలు లేదని ఆదేశాలు ఇస్తున్నారు. కొన్ని సెంటర్లు మూసివేసి ఉంటే తాళాలు పగల గొట్టేందుకు కూడా వెనుకాడటం లేదు. కాగా మరో వైపు ప్రజా స్వామ్యంలో తమకు సమ్మె చేసుకునే హక్కు లేదా అంటూ అంగన్‌వాడీ ఉపాధ్యాయుల సిఐటియు నాయకురాలు రామలక్ష్మి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



# స్ఫూర్తి సభను జయప్రదం చేయండి

**- నిర్వహణ కమిటీ కన్వీనర్ కెంగర్ల మల్లయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సకల జనుల సమ్మె పోరాటం ప్రపంచ ఉద్యమాలకే మార్గదర్శిగా నిలిచిందని సకల జనుల సమ్మె స్ఫూర్తి సభల నిర్వహణ కమిటీ కన్వీనర్ కెంగర్ల మల్లయ్య అన్నారు. మంగళవారం గోదావరిఖనిలోని 2వ గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బుధవారం నాడు గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించే సకల జనుల సమ్మె స్ఫూర్తి సభలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సంక్షేమ శాఖ మంత్రికొప్పుల ఈశ్వర్, కవి, గాయకుడు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొంటారని తెలిపారు. టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాదాసి రామమూర్తి, పులి మోహన్, దేవ వెంకటేశం, కనకం శ్యాంసన్, దాసరి నర్సయ్య, దొరగాండ్ల మల్లయ్య, డి.శేషగిరి, గుండు శ్రావణ్, దాసరి శ్రీనివాస్, ముదిగిరి మల్లేష్, రవి కుమార్, సాయి కుమార్, అయాజ్ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు



# పోలీసుల అదుపులో చోరీకి పాల్పడిన నిందితులు

ధర్మపురి,ప్రభాతవార్త :

కొద్ది రోజుల క్రితం ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్,రాయపట్నం గ్రామాల్లో గల దేవాలయాల్లో చోరీకి పాల్పడిన నిందితులను ధర్మపురి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ఇటీవల ధర్మపురి మండల కేంద్రంలో తాళాలు ఉన్న ఇండ్లలో వరస దొంగతనాలు జరగగా,కొద్ది రోజుల క్రితం ధర్మపురి మండలంలోని రాయపట్నంలోని పంచముఖి ఆంజనేయస్వామి,పెద్దమ్మ దేవాలయాల్లో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడి చిన్న మొత్తంలో దొరికిన నగలను ఎత్తుకెళ్లారు.వరస దొంగతనాలు జరగడంతో స్థానికులు ఆందోళన చెందుతుండగా,పోలీసులకు చోరి సంఘటనలు సవాల్‌గా మారింది.కాగా దేవాలయాల్లో చోరికి పాల్పడిన ఇరువురి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.వీరితో పాటు మరికొందరు ఉన్నారేమోనని అనుమానంతో వారిని విచారిస్తున్నట్లు తెలిసింది.ధర్మపురిలో జరిగిన చోరి సంఘటనలో వీరికి ఏమైనా పాత్ర ఉందా అనే కోణంలో సైతం విచారిస్తున్నట్లు సమాచారం.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**- సరైన పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు స్వాధీనం**

వేములవాడ, ప్రభాతవార్త.

శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించాలని డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో



తెట్టెకుంటా గ్రామంలో మంగళవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతా భావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది తెలిపారు. కాలనీలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలలాచే విస్తృత తనిఖీలు నిర్వహించామని పేర్కొన్నారు. ఎలాంటి పేపర్లు లేని, సరైన నెంబర్ ప్లేట్స్ లేని 34 ద్విచక్ర వాహనాలు, 02 ఆటోలను సీజ్ చేశామని అన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఆర్‌సి, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. గ్రామాలలో స్వీయ రక్షణ కోసం సిసి కెమరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాలలో సిసి కెమరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కార్యక్రమంలో సిఐలు కరుణాకర్, కృష్ణ కుమార్, ఎస్ఐ, ఆర్ఎస్ఐలు, డిస్ట్రిక్ట్ గార్డ్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో కేపీఎస్ విద్యార్థి ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మెట్‌పల్లి డివిజన్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి కే.పూజిత్ జిల్లా స్థాయిలో 3వ స్థానం సాధించగా, పూజిత్‌కు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎ.ముత్త య్యరెడ్డి ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్, పీఈటీ శంకర్‌లు మాట్లాడుతూ అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థి పూజిత్ ప్రతిభ కనబర్చడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయిలో విద్యార్థి ప్రతిభ కనబర్చాలని కోరుతూ విద్యార్థి పూజిత్‌ను అభినందించారు.

# మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ నాయకుడు

**- వైద్యం అందించి మహిళను ఇంటికి చేర్చిన కౌన్సిలర్ సత్యం**

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఐబి గెస్ట్ హౌజ్ వద్ద గత మూడు రోజుల నుండి ఓ మహిళను వేపచెట్టు వద్ద గుర్తు తెలియని వారు వదిలివెళ్లారు. మహిళ కాలుకు తీవ్రగాయం కావడం, నడువలేని స్థితిలో ఉన్న ఆమెను స్థానికులు గుర్తించి, సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఇది గమనించిన 5వ వార్డు (అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన) కౌన్సిలర్ పేర్ల సత్యం సంఘటన స్థలానికి చేరుకొని ఆ మహిళకు కాలుకు గాయాన్ని గమనించి, స్థానిక ఏరియా ఆస్పత్రికి అక్కడి నుండి జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స నందించారు. ఈ సందర్భంగా ఆ మహిళ మాట్లాడుతూ తన పేరు చిత్తారి లక్ష్మియని, తనది నందిపేట్ గ్రామమని తెలిపింది. గత 10రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన మిర్యాల లక్ష్మీ అనే మహిళతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా కోరుట్లకు వచ్చానని, తన కాలుకు తీవ్ర గాయం కావడంతో ఆ మహిళ గత మూడు రోజుల క్రితం వదిలిపెట్టి వెళ్లినట్లు తెలిపింది. కౌన్సిలర్ సత్యం నందిపేట్ గ్రామంలోని మహిళ బంధువులకు సమాచారం అందించగా, చిత్తారి లక్ష్మీ కొడుకు శివ, మిర్యాల లక్ష్మీ బంధువులు మిర్యాల గంగాధరి, ఎల్లప్ప, తిరుపతి, రాజారాంలు కారులో వచ్చి తీసుకుపోగా, మిర్యాల లక్ష్మీ జాడ ఇంకా తెలియ రాలేదు. ఈ ఇద్దరు మహిళలు గత మూడు రోజుల క్రితం ఏసుకొనిగుట్ట ప్రాంతంలోని విజయ అనే మహిళ ఇంట్లో వారు తెచ్చుకున్న సామాగ్రి ఉంచి, ఆశ్రయం పొందినట్లు తెలుస్తుంది. విషయం తెలిసిన మహిళల బంధువులు విజయ ఇంటికి వెళ్లి సామాగ్రిని గుర్తించి, మరో మహిళ ఆచూచి



తెలుపాలని కోరగా, ఇద్దరు మహిళలు ఒకరోజు పాటూ తన ఇంట్లో ఉన్నారని, ఎక్కడికి వెళ్లారో తెలియని సమాధానం తెలిపింది. ఆపదలో ఉన్న మహిళను అక్కున చేర్చుకొని, వైద్య సేవలందించి, తన కుటుంబ సభ్యులను పిలిపించి మహిళకు తన స్వంత ఇంటికి తరలించేందుకు కృషి చేసిన కౌన్సిలర్ పేర్ల సత్యంను పలువురు అభినందనలు తెలిపారు.

# గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు

కోరుట్ల, ప్రభాతవార్త




వారం రోజుల్లో ప్రారంభం కానున్న వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులకు స్థానిక పోలీసు స్టేషన్‌లో కోరుట్ల పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ఒక వాటర్ డ్రంబ్, విద్యుత్ షాక్‌కు గురికాకుండా విద్యుత్ శాఖ నుండి అనుమతులు, వినాయక మండప స్టేజ్ ఏర్పాటులో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో వినాయక మండపాల వద్ద నిర్వాహకులు పడుకోవాలని, రాత్రి పదిగంటల వరకే సౌండ్ సిస్టం ఆఫ్ చేయాలని, మండపాల భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల సమీపంలో మద్యం సేవించడం, పేకాటవంటి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, పలువురు కౌన్సిలర్లు, యువజన సంఘాల నాయకులు పోలీసులకు పలు సూచనలివ్వగా, వాటిని అమలు చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలి

**- కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

**- అక్టోబర్ మొదటి వారంలో వంద పడకల ఆస్పత్రి ప్రారంభం**

**-డయాలసిస్ సెంటర్‌లో మరో రెండు మిషన్లకు మంజూరీ**




కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, కోరుట్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించి, ఆస ్పత్రి అభివృద్ధి కొరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరెండెంట్ సునీతారాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస ్పత్రిలో గతంలో వంద వరకు ఓపీ ఉండేదని, ఇప్పుడు 3వందల వరకు రోజువారి రోగులను వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఈహెచ్ ఎంస్ ద్వారా ఆన్‌లైన్ చేసి వారికి పరీక్షలు నిర్వహి స్తున్నా మని, ఈ ఆన్‌లైన్ ద్వారా ఏ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లినా రోగి డీటెల్స్ అందు బాటులో ఉంటాయ న్నారు. అబా కార్డు ద్వారా ఇప్పటి వరకు 17మందికి, ఆరోగ్యశ్రీ ప్రారం భమై 8నెలల నుండి ఇప్పటి వరకు 636 మంది రోగులకు వైద్య సేవలందిం చామన్నారు. డయాలసిస్ సెంటర్‌లో ఇప్పటి వరకు 202షెషన్స్ చేపట్టామని, రోజువారి 5మిషన్ల ద్వారా రోగులకు సేవలందిం చడం జరుగు తుందని, మరో రెండు మిషన్లు ఏర్పాటు చేయాలని ఎమె ్మల్యేను కోరారు. ఆస్పత్రిలో మౌళిక సదుపాయల కోసం రూ. 4లక్షల 17వేల 4వందల ఖర్చు చేశామన్నారు. ఆస ్పత్రికి వచ్చే రోగులు పెరగడం ద్వారా ఖర్చులు పెరుగుతున్నాయన్నారు. ఆస ్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని ఎమె ్మల్యేకు తెలిపారు. అనంతరం ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ఆస ్పత్రిలో మౌళిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయిస్తామని, ఆస్పత్రి అభివృద్ధి విషయంలో రాజీపడవద్దన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వ ఆస్పత్రిలపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఎన్నడూ లేని విధంగా నార్మల్ డెలవరీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవుతున్నాయన్నారు. అక్టోబర్ మొదటి వారంలో వంద పడకల ఆస్పత్రిని ప్రారంభిస్తామన్నారు. విద్య, వైద్యం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో 5డయాలసిస్ మిషన్‌లు ఉన్నాయని, మరో రెండు మిషన్ల కోసం మంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరీ చేయిస్తామన్నారు. 30పడకల ఆస్పత్రిలో రోజు 250నుండి 3వందల వరకు పెషెంట్స్ వస్తున్నారని, వంద పడకల ఆస్పత్రి అయ్యాక ఆ సంఖ్య 750వరకు పెరుగుతుందన్నారు. ఆస్పత్రిలో వంద పడకల ఆస్పత్రి ప్రారంభమయ్యాక, పెద్ద మొత్తం స్టాప్‌ను రిక్యూట్ చేసి వైద్య సేవలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. పట్టణ ప్రజల చిరకాల వాంచ మినీ ట్యాంక్‌బండ్‌ను ఈ నెల చివరి వారంలో ప్రారంభిస్తామన్నారు. మినీట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన బెంచీలు, లైట్లను అకతాయిలు పగలగొట్టారని, పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెట్టి వాటిని సంరక్షించాలని ఎస్సైకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరెండెంట్ సునీతారాణి, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, ఆస్పత్రి సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## భయపెట్టాలని చూస్తే బెదరం

**-అంగన్‌వాడీ అధ్యక్షురాలు సాయిఈశ్వరి**

కోరుట్ల, ప్రభాతవార్త



అంగన్‌వాడీలకు న్యాయబద్దంగా రావాల్సిన హక్కుల సాధన కొరకు సమ్మె చేస్తున్నామని, సూపర్‌వైజర్‌లు సమ్మె చేయద్దంటూ అధికారుల సమక్షంలో సెంటర్‌ల తాళాలు పగులగొట్టి సెంటర్‌లు నడపిస్తామంటూ భయపెట్టాలని చూస్తున్నారని, వారి బెదిరింపులకు బెదరమని అంగన్‌వాడీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ ్స జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం సమీపంలో చేపడుతున్న సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లను పర్మినెంట్ చేయాలన్నారు. పనికి తగ్గ వేతనం రూ. 26వేలు అందిస్తూ పెన్షన్‌లు, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు స్థానిక బీజేపీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ లీడర్లు హిమగిరి, భాగ్య, సునీత, వనిత, రాజమణి, విజయలతో పాటూ కోరుట్ల, కథలాపూర్ మండలాల అంగన్‌వాడీలు, ఆయాలు, బీజేపీ పట్టణాధ్యక్ష, కార్యదర్శులు దాసరి రాజశేఖర్, పోతుగంటి శ్రీనివాస్, మొలుమూరి రాజమురళి, బీజేపీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు, బీజేపీ నాయకులు ఆకుల రంజిత్, రాజేందర్, గిన్నెల అశోక్, ఎల్లాల నారాయణరెడ్డి, నగేష్, శ్రవణ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబరనికి స్పందన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబరనికి విశేష స్పందన లభించింది ఈ మేరకు వైద్యులు సూమారు 280మందికి వైద్య పరిక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఐఎంఎ సభ్యుడు, ప్రముఖ వైద్యుడు అనూప్‌రావు, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాద్యుల పట్ల అప్రమతంగా ఉండాలని వర్షకాల వాతావరణంలో మార్పుల ఫలితంగానే సీజనల్ వ్యాధ్యులు వస్తాయని పరిసరాల పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ పట్టణ అధ్యక్షుడు రేగొండ రాజేష్, సభ్యులు, స్వేతి అనూప్, ముక్క ఇంద్రనీల్, అల్లె మహాదేవ్, రమేష్, వొడ్నాల నరేష్, నడికట్ల సంతోష్, సర్పంచ్ సరికెల్లా మల్లారెడ్డి, ఎంపీటీసీ కరుకూరి నర్సయ్య, కార్యదర్శి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అకుల మల్లీఖార్జున్, ప్రెస్ క్లబ్ సభ్యులు ఈనాడు రాజు, శ్రీనివాస్, శంకర్, నవీన్, శ్రీకాంత్, శ్రీధర్, రాకేష్, సుమన్, సతీష్, ప్రెస్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిరంకుశ ధోరణి విడనాడాలి

**- అంగన్వాడీ టీచర్ల అర్బన్ హెల్త్ సెంటర్ల ఉద్యోగుల**
**న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి**
**- రెగ్యులరైజ్ చేయాలి-ఉద్యోగ భద్రత కల్పించాలి**
**- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రభుత్వం నిరంకుశ ధోరణి వీడనాడాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో తమ హక్కుల సాధన కోసం రిలే దీక్ష చేపట్టిన అంగన్వాడీ టీచర్ల శిబిరాన్ని అర్బన్ హెల్త్ సెంటర్ల దీక్షా శిబిరాన్ని మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి సందర్శించి,సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుతో ఉద్యోగాలు వస్తాయని, ఉద్యోగ భద్రత లభిస్తుందని రాష్ట్ర సాధన కోసం రోడ్డెక్కి, ఉద్యమిస్తే,రాష్ట్ర ఏర్పాటు అనంతరం సిఎం కెసిఆర్ నిరంకుశ పాలనలో ఉద్యోగులకు వేధింపులే మిగిలాయని ఆరోపించారు. గర్భిణీలు,చిన్నారులకు సకాలంలో పోష కాహారం అందిస్తూ, ఆరోగ్య తెలంగాణ సాధన దిశగా కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లు,వ్యాధుల నియంత్రణ కోసం అర్బన్ హెల్త్ సెంటర్ల ఉద్యోగులు కృషి చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చడం లేదని విమర్శించారు.ఆట,పాటలతో చిన్నారులకు ప్రాథమిక విద్యను బోధిస్తూ,వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దుతూ,ఆరోగ్య సంరక్షణ కోసం నిత్యం పోషకాహారం అందిస్తున్న ఆది గురువులు అంగన్వాడీ టీచర్లని,వారి సేవలను గుర్తించాలన్నారు.క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో కీలకపాత్ర పోషిస్తూ అన్ని సర్వేలు అంగన్వాడీ టీచర్లు చేస్తున్నా,వారి డిమాండ్లు నెరవేర్చడంతో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం నుండి స్పందన కరువైందన్నారు.అంగన్వాడీ టీచర్లను భయ భ్రాంతులకు గురిచేసేలా సమ్మెలో కూర్చున్న అంగన్వాడీ టీచర్ల సెంటర్ల తాళాలు పగుల గొడుతూ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. వేతనాల్లో కోత విధిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తమ హక్కుల సాధన కోసం సమ్మె చేయడం ఉద్యోగుల హక్కు అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ టీచర్లు,అర్బన్ హెల్త్ సెంటర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టాలని విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు రఘువీర్‌గౌడ్,నాయకులు తోట నరేష్,పెద్దులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

**-టిపిసిపి రాష్ట్ర అధ్యక్షులు**
**గాజుల నర్సయ్య**

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని

తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య డిమాండ్ చేశారు.మంగళవారం హైదరాబాద్ చిక్కడపెల్లిలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన ప్రతి నెలా మొదటి తేదినా పెన్షన్లు చెల్లించాలని తమ అసోసియేషన్ డిమాండ్ చేసినప్పటికీ ఈ నెల అతి జాప్యంతో అవడంతో పెన్షనర్స్ పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పిఆర్సీ పెంపు త్వరలోనే ఇస్తామన్న ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలోని దాదాపు 3 లక్షల మంది సర్వీస్ పెన్షనర్స్‌కు,9 లక్షల మంది ఫామిలీ పెన్షనర్స్‌కు ప్రయోజనం కల్గించేలా వెంటనే ప్రకటించాలన్నారు.ఇంకా రావాల్సిన డిఏలు విడుదల చేయాలని,ఆరోగ్య ట్రస్ట్ నెలకొల్పాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని మంత్రి హరీష్ రావును కోరామన్నారు. గ్రంథాలయ సిబ్బందికి, దేవాదాయ, మార్కెట్, అటానామాస్ బాడి సిబ్బంది,మెడికల్ రియం బర్స్మెంట్,ఈహెచ్‌ఎస్ సౌకర్యాలు కల్పించాలని, ఇంకా పెన్షనర్స్ ప్రయోజనాలకు పలు డిమాండ్ల పరిష్కారం కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి,జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్,ప్రదాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షులు పిసి హన్మంతరెడ్డిలతో పాటు 33 జిల్లాల కార్యవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఆర్జీలు అన్ని పరిష్కరించాలి : తపస్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు ప్రమోషన్లలో ఉపాద్యాయులు పెట్టుకున్నటువంటి ఆర్జీలన్ని పరిష్కరించాలని అభ్యంతరాలను పరిశీలించి సీనియార్టీ లిస్టులను ప్రకటించాలని తపస్ జగిత్యాల జిల్లా శాఖ కోరింది.ఈ మేరకు జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్‌రెడ్డికి మంగళవారం ప్రాతినిధ్యం చేశారు.పూర్తి పారదర్శకత పాటించాలని, సీనియర్ లిస్టులో లోపాలు లేకుండా చూడాలని రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని ఫేక్ సర్టిఫికేట్లు సమర్పించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తదితర అంశాలపై నేడు ప్రాతినిధ్యం చేయనైనది.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు అయిల్నేని నరేంధర్ రావు,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాద్‌రావులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన మున్నూరుకాపు నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ హనుమాన్ వాడకి చెందిన శ్రీ హనుమాన్ మున్నూరుకాపు సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.వారు మాట్లాడుతూ సంఘం భవనానికి గతంలో 3 లక్షల మంజూరు చేశారని,అదనపు పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.సానూకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కూతురు రాజేష్,సమిండ్ల శ్రీనివాస్,అధ్యక్షులు అయ్యోరి సుధాకర్,ప్రధాన కార్యదర్శి బూసి వెంకటరెడ్డి,ఉపాధ్యాక్షులు కూతురు శేఖర్,జున్ను రమేష్,కోశాధికారి మధుకర్,సంయుక్త కార్యదర్శి రాజేంధర్,తిరుమలయ్య,వంశీబాబు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి

**- డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తనకు పూర్తి స్థాయిలో మద్ధతు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ ఓటర్లను కోరారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో మంగళవారం ఛాయ్ హోటల్‌లో ఛాయ్ తాగుతూ రైతులను, యువకులను కలిసి అందు బాటులో ఉండే వ్యక్తికి అవకాశం ఇవ్వాలని కోరారు. మీ సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుకగా, ఆపద, సంపద, కష్ట సుఖాల్లో పాల్పంచుకునే వ్యక్తిగా, ఒక బిసి బిడ్డగా మీ మధ్య ఉన్న నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మద్ధతు ఇస్తామని తెలిపారు.

# జగిత్యాల వార్త

## ఓటు అందరి బాధ్యత

**-వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




సిస్టం ఆఫ్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రాముఖ్యత తెలుపుతూ జగిత్యాల పట్టణంలోని శ్రీ వైష్ణవి ఒకేషనల్ జూనియర్ కాలేజి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.జగిత్యాల న్యూ బస్టాండ్ చౌరస్తా నుండి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కొరకై ధరఖాస్తు చేసుకోవడంతో పాటు తప్పనిసరిగా ఓట్ వేయాలని అవగాహన కల్పించారు.ఓటు ప్రాముఖ్యతను తెలిపే విధంగా ప్లకార్డులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ సిరిసిల్ల మహేష్‌కుమార్ మాట్లాడుతూ ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజాద్,మహేష్, హరీష్,సాయిసాగర్, వంశీ,లత,వనిత, కవిత, శిరీష,పద్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లిలో ఇంటింటా ఫీవర్ సర్వే

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపెల్లి గ్రామంలో డెంగ్యూ కేసులు నమోదు కావడం వలన,డెంగ్యూ జ్వరం నుండి కోలుకున్న పేషంట్ లను మండల వైద్యాధికారి డాక్టర్ లవకుమార్ కలిసి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబారిపేట పర్యవేక్షణలో డెంగ్యూ వ్యాధిగ్రస్తులు ఇంటి పరిసరాలలోని దాదాపు 50 ఇండ్లలో దోమల మందును స్ప్రే చేయడంతో పాటుగా తమ వైద్య సిబ్బందితో ఇంటింటా ఫీవర్ సర్వే కూడా చేయించారు.గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆ ప్రాంతంలో శానిటేషన్ పరమైన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాదికారి డాక్టర్ లవకుమార్,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఎఎన్ఎం విజయలక్ష్మి,ఆశ కార్యకర్తలు బంద్ర జమున,గంధం ప్రమీల,కుశనపెల్లి కవిత,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన ఎంఎస్పీ,ఎమ్మార్పిఎస్ నేత సతీష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన ఎంఎస్పీ,ఎమ్మార్పిఎస్ నాయకులు నక్క సతీష్ మాదిగ బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మంగళవారం నక్క సతీష్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకోగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని సంజయ్‌కుమార్ నాయకత్వంలో నియోజకవర్గం మరింత బలపరచడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత,సతీష్,తాండ్ర జలేంధర్, కొత్తూరు తిరుపతి,గంగారాం,నర్సింగ్,అశోక్,ప్రశాంత్, తిరుపతి, తోపాటు పలువురు ఉన్నారు.

# మహిళల ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యం

**- ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళల ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యము మహిళల కొరకు రూపొందించబడిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మంగళవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, అడిషనల్ కలెక్టర్ లతతో కలిసి ప్రారంభించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి 8న 2023 మహిళ దినోత్సవం సందర్భంగా ప్రారంభించి మహిళలకు ఇప్పటికి అందని అవసరమైన ఆరోగ్య సేవలను గుర్తించి అవసరమైతే జిల్లా, రాష్ట్రస్థాయిలో అసుపత్రులకు పంపి వైద్య సేవలు అందే విధంగా చూస్తామన్నారు. ప్రతి మంగళవారం ఎంపిక చేయబడ్డ ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య దృష్ట్యా సిఎం కెసిఆర్ ఈ పథకాన్ని తీసుకవచ్చారాన్ని ఈ ఆవకాశాన్ని 18సం.లు నిండిన ప్రతి మహిళ వినియోగించుకోవాలని ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అనిన పరీక్షలు చేసి వ్యాధిని గుర్తించి వారికి చికిత్స అందిస్తారాని తెలిపారు. మహిళలకు ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భసంచి, క్యాన్సర్ వ్యాధులను గుర్తించి వాటికి చికిత్స అందేలా చూడటమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ మధు, ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆకుతోట రాజేష్, తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపిడిఒ జగదీష్, వైద్యాధికారి వాహినిరావు, డిస్టిక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వామి, సూపర్‌వైజర్ రామ్మోహన్, టిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు లింగాస్వామిగౌడ్, నాయకులు ప్రేమ్, గోవింద్‌నాయక్, ఎపిఎం లక్ష్మిరాజం, ఐకెడి మండలాధ్యక్షురాలు సరిత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకంతో ఇళ్ళు లేని పేదల ఇంటి నిర్మాణ కల సాకారం

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

గృహలక్ష్మి పథకంతో ఇళ్ళు లేని పేద వారి ఇంటి నిర్మాణ కల సాకారం అవుతుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని నరేంధర్‌రెడ్డి గార్డెన్స్‌లో జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లతో కలిసి గృహలక్ష్మి లబ్దిదారులకు మంగళవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పట్టాలు పంపిణీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెట్టి ఇల్లు లేని వారి యొక్క ఇంటి నిర్మాణం కల సాకారం చేసే ముఖ్యోద్దేశంతో గృహలక్ష్మి అనే పథకాన్ని సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మెట్‌పల్లి పట్టణంలో గృహలక్ష్మి పథకంలో భాగంగా సుమారు 350మందికి 3లక్షల చొప్పున ప్రొసిడింగ్ కాపీలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇంట్లో అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గరి నుండి పెళ్ళి చేసి అత్తవారింటికి పంపే వరకు ఏదో ఒక్క రూపేనా ప్రభుత్వం తరుపున పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు గౌరవం ఇస్తున ్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, అందరం కలిసి కెసిఆర్‌కు ఋణపడి



ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, ఆర్డీఒ మధు, మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఒపెన్ మెరిట్‌లో అవకాశం ఇవ్వాలి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్స్ లలో ఓపెన్ మెరిట్‌లో అర్హత ఉన్న ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావాత్ రాజు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లా దుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఓపెన్ మెరిట్‌లోకి అందరూ అభ్యర్థులు అర్హులేనని తెలిపారు. 2003లో జిఒ నెం.5 ద్వారా ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ ప్రవేశపెట్టడం జరిగిందని ఒపెన్‌కు అవకాశమున్న అభ్యర్థులకు ఇవ్వకపోవడం వలన ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు తీవ్ర నష్టపోతున్నారాని తెలిపారు. అలాగే బదిలీల్లో అందరికి ఒక విధమైన పాయింట్స్ వచ్చినప్పుడు పుట్టిన తేది ఆధారంగా సీనియారిటి తీసుకోవాలని తెలిపారు. అడక్యూన్సీని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏలేటి మల్లయ్య, గోవింద్ నాయక్, గణేష్‌లు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో చీడపీడలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ప్రస్తుత పరిస్థితుల్లో వరి పంట పొలాల్లో చీడపీడలు ఉధృతి చెందకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి ఎ.దీపిక తెలిపారు. మంగళవారం మండలంలోని యామాపూర్ గ్రామంలోని పంట పొలాలను వ్యవసాయాధికారి పరిశీలించారు. ఈమేరకు వరి పంట పొలాల్లో ఎండు తెగులు గమనించి వాటి నివారణ చర్యలకు ప్లాంటా మైసిన్ 0.4గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా ఒక్క లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవళి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## అనుమతి లేకుండా డీజేలు పెడితే కఠిన చర్యలు

**- ఎస్ఐ అశోక్**

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామాల్లో అనుమతులు లేకుండా డీజేలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. చందుర్తి మండల పరిధిలోని డీజే ఆపరేటర్లతో మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే ఆపరేటర్లను తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ అనుమతి లేనిది డీజేలు ఉపయోగించరాదని, ఈ డీజేల వల్ల చిన్న పిల్లలకు, వృద్ధులకు, గుండె సంబంధిత రోగులకు, గర్భిణులకు ఇబ్బందిగా మారుతుందని అన్నారు. డీజే ఆపరేటర్లు అత్యధిక శబ్ధాలు చేయడం వలన వినికిడి శక్తి కొల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని అన్నారు. కావునా డీజేలు, బహిరంగ ప్రదేశాలలో వాడరాదని అన్నారు. పెళ్లి భారాత్‌లలో డీజేలు ఉపయోగించరాదని అన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకుండా డీజేలు వాడినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకొని, డీజేలను సీజ్ చేస్తామని అన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో గత రెండు రోజుల క్రితం అల్లెపు కుశన్న ఆనారోగ్యంతో మృతి చెందగా నిరుదపే కుటుంబమైన మృతుడి కుటుంబానికి గ్రామ సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ దంపతులు తమ స్వంత నిదులతో రూ.25కెజిల బియ్యం, పప్పు, నూనె, నెలకు సరిపడే సరుకులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌శ్రీస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, ఎంపిటిసి తిమ్మని రాములు, ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డి, రెబ్బాటి రాజేంధర్, సిమెంట్ మల్లన్న, అంగరి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల డిమాండ్లు నెరవేర్చాలి

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఈనెల 11 నుండి చేపట్టిన నిరహార దీక్షలకు ప్రభుత్వం ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం బాధాకరమని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, విఆర్వోలను ఏరకంగానైతే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిందో అలాగే వీళ్ళను కూడా పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గత 40సం.ల నుండి ప్రభుత్వం వీళ్ళతో వెట్టి చాకిరి చేయించుకుంటూ పబ్బం గడువుకుం టుందని, వీరితో బిఎల్ఒ డ్యూటీలు ప్రభుత్వం చేయిస్తూ వాడుకుంటుందని అవి ప్రభుత్వానికి మంచిది కాదని ఆడబిడ్డల ఉసురు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిలి బిఆర్ఎస్ పతనం ప్రారంభమవుతుందని తెలి పారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీని ఒడించ డానికి ప్రజలు సిద్దంగా ఉన్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు అందె మారుతి, దుర్గం శేఖర్ న్నారు.



# మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో అన్ని రంగాలలో జిల్లా అగ్రగామిగా నిలిచింది

**- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి**
**- నూతన విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం**

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచిందని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో పంచాయితీ రాజ్ ఇంజనీర్ శాఖలో నూతన విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి చుట్టూ అల్లుకున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం దరణిని తెచ్చిందన్నారు. దరణితో భూ లావాదేవీలు సులభంగా వేగంగా చేయడంతో పాటు పారదర్శక, ట్యాంపరింగ్‌కు అవకాశం లేని రికార్డుల నిర్వహణ ఉందన్నారు. తొమ్మిది మండలాలను 13 మండలాలుగా పునర్వ్యవస్థీకరణ చేసుకోవడంతో పాటు కొత్తగా వేములవాడను కూడ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు అనేక విదాలుగా మేలు జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ, పంచాయితీ రాజ్, రోడ్లు భవనాలు శాఖలు కూడ చేపట్టిన సంస్కరణలకు మంచి స్పందన వచ్చిందన్నారు. కొత్త పంచాయితీ రాజ్ చట్టం ద్వారా విధులు బాధ్యతలతో పాటు జవాబుతారితనం పెరిగిందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 56 గ్రామ పంచాయితీలతో ప్రజా ప్రతినిధులు సంఖ్య పెరగడంతో పాటు ఆ మేరకు సేవలు పెరిగాయని జడ్పీ చైర్‌పర్సన్ అరుణ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలెక్టర్‌ను



కలిసే పరిస్థితి కష్టంగా ఉండేదని అలాంటిది చిన్న జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్‌ను కలిసి సమస్యలను పరిష్కరిం చుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, ఎంపిపిలు చంద్రయ్య గౌడ్, మానస రాజు, జడ్పీ సిఈఓ గౌతం రెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీర్ అధికారి సూర్యప్రకాష్, ఈఈ ముని రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**- కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిషా ్కరించాలని కాం గ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా డిమాండ్ చేశారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలోని జాతీయ రహదారిపక్కన అంగన్‌వాడీ ఉద్యోగులు సమ స్యల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మెను కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సందర్శించి మద్దతు తెలిపారు. ఈమేరకు కాంగ్రెస్ పట్టణా ధ్యక్షుడు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అంగన్‌వాడీ ఉద్యోగులను పట్టించు కోవడం లేదని అంగన్‌వాడీ టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. అంగన్‌వాడీలు ఎండలో, వానలో పని చేస్తున్నారాని వారి సాధకబాధకలు తమకు తెలుసునని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలను పిసిసి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ మెనిఫెస్టో చైర్మెన్ దుగ్గిల్ల శ్రీధర్‌బాబుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షురాలు సాయిశ్వరి, అంగన్ వాడీలు భాగ్యలక్ష్మి, మాదస్తు లక్ష్మి, కోలు సుమలత, దీప, సంధ్యారాణి, రజిత, సుల్తానా, జి.లక్ష్మి, నర్సు, తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు పగులగొట్టి...అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచిన అధికారులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమ్మెబాట పట్టడంతో...మెట్‌పల్లి పట్టణంతో పాటు మండలంలోని కొన్ని చోట్ల అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగల గొట్టి సంబంధితా కేంద్రాలను మంగళ వారం సంబంధితాధికారులు తెరి చారు. కాగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మెట్‌పల్లి పట్టణంతో పాటు మండలంలోని పలు అంగన్ వాడీ కేంద్రాల్లో సరుకులను పంచాయితీ కార్యదర్శులు ప్రజల సమక్షంలో ఐకెపి వివోఎలకు, పట్టణంలో మున్సిపల్ ఆర్పీలకు అప్పగించినట్లు సిడిపిఒ తిరుమలదేవి, సూపర్‌వైజర్‌లు హైమది బేగం, సువర్ణలు తెలిపారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ పురస్కారానికి ఇబ్రహీంపట్నం ఎంపిక

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వే క్షణ్ గ్రామీణ పురస్కారా నికి ఇబ్రహీం పట్నం గ్రామ పంచాయితీ ఎంపి కైనట్లు గ్రామ సర్పంచ్ నేమూరి లత సత్యనారా యణ మంగళవారం తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ మాట్లా డుతూ ఈనెల 13న జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, డిఆర్డిఒ చేతుల మీదుగా స్వచ్ఛ గ్రామీణ సర్వేక్షణ్ అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు.

## కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

చందుర్తి, ప్రభాతవార్త.

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు చేప ట్టిన సమ్మె మంగళవారంతో రెండవ రోజుకు చేరింది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట బెనిఫిట్స్ ప్రకటిం చాలని, మృతి చెందిన అంగన్ వాడీలను ఆదుకోవాలని సమ్మెకు దిగారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల తలుపులు తెరుచుకోలేదు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాల్సి ఉండగా, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శిశు సంక్షేమ అధికారులు దృష్టి సారించారు. ఏక కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మె కొనసాగించడంతో అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు బిఎల్‌వో విధులకు ఆటంకం కలిగింది. ఈ విషయమైనా ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లయ్య గౌడ్‌ను వివరణ కోరగా, అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు సమ్మె చేసే హక్కు ఉందని, కేంద్రాల తాళాలు దగ్గర పెట్టుకోవడం సరికాదని అన్నారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు నోటీసులు జారీ చేసి, తాళాలు తీస్తామన్నారు. దీనికి తోడు పౌష్టికాహార పంపిణీకి జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుందని అన్నారు.

## మహిళా అభ్యర్థిగా ఒక్కసారి అవకాశం కల్పించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న అసెంబ్లీ ఎన్ని కలలో మహిళా అభ్య ర్థిగా తనకు ఒకసారి అవ కాశం కల్పించాలని కందుల సంధ్యా రాణి కోరారు. గోదావరి ఖని బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో మంగళవారం సమా వేశాన్ని ఏర్పాటు చేశారు.రామగుండం అసెంబ్లీ ఎన్నికలలో ఆటో డ్రైవర్లంతా మహిళా అభ్యర్థి త్వాన్ని బలపరిచిన తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్రీధర్, జనరల్ సెక్రటరీ తిరుపతి, ఆర్ష ఫౌండేషన్ సభ్యులు బూడిద హర్ష, డ్రైవర్లు షరీఫ్, శ్రీను, లక్ష్మణ్, రాజేష్, స్వామి, మల్లేష్ తదితరులున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## అంగన్‌వాడీ నిరవధిక సమ్మెకు మాజీ ఎమ్మెల్యే శోభ మద్దతు

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా మల్యాలలో అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరసన దీక్షకు మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అంగన్‌వాడీలను తాను అండగా నిలుస్తామని, న్యాయపరంగా చేస్తున్న సమస్యల పరిష్కారానికై తాను ఎల్లప్పుడు ఉద్యోగులకు మద్దతు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం ఎంపిటిసి కొల్లూరి గంగాధర్, మండల బిజెపి నాయకులు జనగాం రాములు, నీలం రవి, సీనియర్ నాయకులు బొట్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నులుగొండ సురేష్, అనిల్ కుమార్, దళిత మోర్చా అధ్యక్షులు కొత్తూరు సందీప్, ఐటి సెల్ కన్వీనర్ ఆనంద్, రమేష్, నాయకులు గుండేటి గంగారం, రుత్త కిషన్, మహిపాల్ రెడ్డి, సాయి, వంశీ, మల్లేష్, మారుతి, నిఖిల్, వినయ్, టైటాస్ మైపాల్ రెడ్డి, రమేష్, జనగం వెంకటేష్, డబ్బు గోవర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ఓబిసి మండల అధ్యక్షునిగా అల్లం కుమారస్వామి

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ముత్తారం మండలం ఓబిసి అధ్యక్షునిగా అల్లం కుమారస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ మంత్రి, ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అల్లం కుమారస్వామిని నియమిస్తూ మంగళవారం మంథనిలోఇ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి సహకరించినందుకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్‌కు, ఓబిసి సెల్ జిల్లా సెక్రటరీ గోరుకంటి కిషన్ జీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్గం సంపత్, కోల విజయ్ గౌడ్, మూగ రవీందర్, బైరి రాజు, తోడేటి శశి కుమార్, గట్టు సదయ్య, సంఘెంవంశీ, మూగ సంపత్, గుడి వెనుక ప్రసాద్, జంబోజు రాఘవచారి, దొమ్మటి రాజేందర్, జక్కుల సాయి, గోస్కుల రాజు, గోస్కుల రాకేష్ తదితరులున్నారు.

## ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా మైలారపు రాంబాబు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి. కాగా ఇట్టి ఎన్నికల్లో 1141 ఓట్లకు 732 ఓట్లు పోలవ్వగా సంఘ అధ్యక్షుడిగా మైలారపు రాంబాబు 529 ఓట్లతో ఎన్నికైనట్లు ఎన్నికల ఇంచార్జిలు మంచాల రవీందర్, కుంటాలమధు చందర్‌లు తెలిపారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో సంఘ అధ్యక్షుడిగా గెలిపించిన కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఎన్నికల నేపథ్యంలో కమీషనరేట్ పోలీసు అధికారుకలు శిక్షణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులకు సిపి రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు రామగుండం కమీషనరేట్ ఎలక్షన్ సెల్ ఇన్‌ఛార్జి ఎసిపి మల్లారెడ్డి, ఇన్‌స్పెక్టర్ మొగిలి, సుధాకర్ వారం రోజులు పోలీసు అధికారులకు బ్యాచ్‌ల వారిగా రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిపేందుకు కీలకమైన భద్రతా మాడ్యూళ్లపై, ఎన్నికల నిబంధనల నియమావళి, పోలీసు శాఖ తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్ఓన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మొగిలి, నవీన్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, పెద్దపల్లి సిఐ అనిల్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజు, తాండూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, ఎలక్షన్స్ సెల్ ఎస్ఐ మౌనిక, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 19లోగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**- స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్**

**- గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 19లోగా ఓటరు జాబితాలో నూతన ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. మంగళవారం గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్ ఓటు ప్రాముఖ్యతను, ఓటరు నమోదు, ఓటు హక్కు సద్వినియోగంపై కల్పించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాసామ్య భారత దేశంలో 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు అవకాశం ఉంటుందని, తెలంగాణలో రాబోయే ఎన్నికల కోసం అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారందరికీ ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని అన్నారు. రామగుండం పట్టణంలో తహశీల్దార్ ఆధ్వర్యంలో నూతన ఓటరు దరఖాస్తు ఫారం 6, 7, 8 స్వీకరించేందుకు రైల్వే స్టేషన్, ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్, ఎన్టీపీసీ టిటి గేట్, బస్టాండ్, జీఎం ఆఫీస్, గౌతమీ నగర్ చౌరస్తా, ఆర్ఎఫ్‌సిఎల్ సెక్యూరిటీ మెయిన్ గేట్, మార్కెట్, మార్కండేయకాలనీ, ఆంజనేయ స్వామి టెంపుల్, గోదావరిఖని చౌరస్తా వంటి పది ముఖ్యమైన కూడళ్ల వద్ద ప్రత్యేక కౌంటర్లు మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు ఏర్పాటు చేసినట్లు, ఈ కౌంటర్‌ల వద్ద ఈ నెల 13లోగా ఓటరు జాబితాలో పేరు పరిశీలించుకోవాలని, లేనిచో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ప్రిన్సిపాల్, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులున్నారు. అదేవిధంగా సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గనిలో కార్మికులకు ఓటు ప్రాముఖ్యతను స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్ వివరించారు.

# పశువుల కొట్టంను తలపిస్తున్న నంది చౌక్

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, యాత్రికులు**



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో గాంధీ విగ్రహం నుండి నంది విగ్రహం వరకు పశువులు సాయంత్రం వేళలో సంచరిస్తూ, రాత్రి వేళలో నంది విగ్రహం వద్ద గుంపులు గుంపులుగా రోడ్డుపై పడకుంటుండగా నంది చౌక్ ప్రాంతం పశువుల కొట్టంను తలపిస్తుంది. స్థానికుల్లో కొందరు తమ పశువులను ప్రతి రోజు రోడ్లపై వదులుతుండడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు పలు వీధుల్లో అవి సంచరిస్తున్నాయి. దాంతో స్థానిక వ్యాపారులతో పాటు ప్రయాణికులు, వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న యాత్రికులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో నంది విగ్రహం వద్ద పశువులు గుంపులు గుంపులుగా ప్రతిరోజు రోడ్డుపై పడకుంటుండగా గుడివైపు నుండి హరిత హోటల్ వైపు వెళ్లే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వాహనాల్లో వచ్చే యాత్రికులు హరిత హోటల్‌కు వెళ్లే సమయంలో వాహనాల నుండి దిగి పశువులను పక్కకు పంపిస్తూ హోటల్‌కు వెళ్తున్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు సైతం పలు సందర్భాల్లో తృటిలో ప్రమాదాల బారీ నుండి తప్పించుకుంటున్నారు. పశువులను రోడ్లపై వదిలితే పశువుల యజమానులపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు ఇటీవల ప్రకటన చేసినప్పటికీ అది కేవలం ప్రకటన వరకే మిగిలిపోయింది. పశువుల సంచారంతో ఇబ్బందులు పడుతున్నామని సమస్యను పరిష్కరించే విషయంలో మున్సిపల్ అధికారులు లేదా పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# డిజిటల్ టీ దుకాణం ప్రారంభం

**- తెలంగాణలో మొదటి డిజిటల్ టీ దుకాణం కరీంనగర్‌లో**

**- మార్కెటులో విడుదల చేసిన జేమ్ ఓపెన్ క్యూబ్ టెక్నాలజీస్**

**- మంత్రి గంగుల, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్‌కుమార్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి డిటిజల్ టీ దుకాణం కరీంనగర్‌లో ప్రారంభమైంది. జెమ్ ఓపెన్ క్యూబ్ టెక్నాలజీస్ ప్రై.లిమిటెడ్ కృతిమ మేధస్సు(ఏఐ-ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్)తో రూపొందించిన ఈ డబ్ల్యూటీసీ(వాటర్, టీ, కాఫీ) మిషన్ సాంప్రదాయ టీ మాస్టర్ అవసరం లేకుండా రోజుకి 24 గంటలు పనిచేస్తూ టీ ప్రియులకు కొత్త శకానికి నాంది పలుకుతుందిఒ. డబ్ల్యూటీసీ కరీంనగర్ మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ రెడ్డవేని వంశీ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ ఎదురుగా డిజిటల్ చాయ్ వాల పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి వైస్ చైర్మన్ బి.వినోద్‌కుమార్, కరీంనగర్ మేయర్ వై.సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి రవిశంకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, ఇతర నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాంప్రదాయ టీ షాపుల మాదిరిగా కాకుండా, జెమ్ ఓపెన్ క్యూబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన ఈ డబ్ల్యూటీసీ మిషన్ టీ, కాఫీ, లెమన్ టీ, బాదం టీ, పాలు, బిస్కెట్లు, చల్లబడిన వాటర్ బాటిల్‌లను ఆటోమేటిక్ పద్ధతిలో కేవలం క్యూఆర్ కోడ్‌పై స్కాన్ చేయడం ద్వారా కష్టమర్లకు అందిస్తుంది. ఈ సందర్భంగా జెమ్ ఓపెన్‌క్యూబ్ టెక్నాలజిస్ సంస్థ సిఈఓ పి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే 600కి పైగా మిషీన్లు అమ్ముడయ్యాయని, ఈ త్రైమాసికంలో 10,000 డబ్ల్యూటీసీ మీషన్‌లను ఇన్‌స్టాల్ చేయాలనే లక్ష్యంతో జెమ్ ఓపెన్ క్యూబ్ ముందుకు వెళ్తుందని, కరీంనగర్‌లో మా మొదటి మెషీన్ విడుదల పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ దేశ్యాప్తంగా బుకింగ్‌లు వస్తున్నాయని 1లక్షల 67 వేలకు లభ్యమయ్యే ఈ మిషీన్‌ను టీ లవర్స్ ఉండే ప్రతిచోటకు అందుబాటులోకి తీసుకువెళ్లడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. కరీంనగర్‌కు చెంది మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ వంశీ మాట్లాడుతూ.. ఈ వినూత్న మెషీన్ మాస్టర్ డిస్ట్రిబ్యూషన్‌ని దక్కించు కోవడం ఆనందంగా ఉందని, జిల్లా అంతటా డబ్ల్యూటీసీ మెషిన్‌లను ప్రారంభించాలని అనుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమబంలో జెమ్ ఓపెన్‌క్యూబ్ ఎండి ఈ.వెంకటేష్ పాల్గొన్నారు.




# నో యువర్ కస్టమర్..
# పేరిట రేషన్ షాపులలో వేలిముద్రల సేకరణ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేద, మద్య తరగతి కుటుంబాలకు అనేక సంవత్సరాలుగా తెల్ల రేషన్ కార్డు గల వారికి బియ్యం ఇతర ప్రభుత్వ సదుపాయాలు, పింక్ రేషన్ కల్గిన వారికి గతంలో చెక్కర, కిరోసిన్ ఇచ్చేవారు, చాలా రోజుల క్రితం పింక్ కార్డుదారులకు ఆ సదుపాయం నిలిచిపోయింది. రాష్ట్రంలోని 12,672 గ్రామ పంచాయితీలలో పట్టణాలలో లక్షలాది మందికి కుటుంబంలో ఎంత మంది ఉంటారో.. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ప్రభుత్వం బియ్యం సరఫరా చేస్తుంది. గడిచిన 10సంవత్సరాల కాలంలో వేలాది మంది అనేక కారణాల వల్ల మృతి చెందినప్పటికి, మృతి చెందిన వారిపేరున కూడా రేషన్ బియ్యం సరఫరా చేస్తుండడంతో ప్రభుత్వ ఖజానాపై ప్రతియేటా అధిక భారం పడుతుంది. దీనితో రాష్ట్ర ప్రభుత్వం సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకున్నట్లు మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంచలన ప్రకటన చేసింది. రాష్ట్రంలో రేషన్ కార్డుల వివరాలు పారదర్శకంగా ఉండడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కుటుంబంలో కార్డు ఉన్న ప్రతి వ్యక్తి ఎవరు ఉన్నారో.. ఎవరు లేరో.. తెలుసుకునేందుకు సంబంధిత రేషన్ షాపు దుకాణంలో ఒకసారి కుటుంబ సభ్యులంతా కలిసి వచ్చి, ఈ పాస్ యంత్రంలో " నో యువర్ " కస్టమర్ పేరిట వేలుముద్రలు వేయవల్సి ఉంటుందని, దీనితో ప్రతికార్డులో ఉన్న సభ్యుల వివరాలు ఎవరు అయితే వేలు ముద్ర వేయరో.. వారు భూమిపై లేరన్న విషయం తొలిగిపోవడంతో బియ్యం సరుకుల కోటా తగ్గుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ భావిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొద్దిరోజుల్లో "నో యువర్ కస్టమర్ " పేరిట వేలిముద్రలు తీసుకునే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమవుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# ప్రతీ మహిళ ఆరోగ్యంగా ఉండాలనేదే కేసిఆర్ లక్ష్యం..
# ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ప్రతీ మహిళ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంటలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆరోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు ఉచితంగా వైద్యం అందించాలనే సదుద్దేశంతో కొత్తగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి మంగళవారం మహిళలందరికి ఉచితంగా ఈ పథకం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు ప్రతి మంగళవారం ఇల్లందకుంట పిహెచ్‌సికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేపించుకొని వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం డాక్టర్ ఖుద్దుసియా మాట్లాడుతూ మధుమేహము, రక్తపోటు, రక్తహీనత, గర్భాశయము, మోనోపాజ్, ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్, థైరాయిడ్, సూక్ష్మ పోషకాల లోపము, మూత్రకోశ సంబంధిత ఇన్‌ఫెక్షన్‌లు, బరువు నియంత్రణ, ఋతుస్రావము మొదలగు స్త్రీ సంబంధిత వ్యాధులపై ఉచితంగా పరీక్షలు నిర్వహించి, సమస్యలు ఉన్న వారిని కరీంనగర్ జిల్లా ఆసుపత్రికి పంపించి మందులు అందిస్తామని, సమస్యలు తీవ్రంగా ఉన్న వారిని హైదరాబాద్ నిమ్స్‌కు గాని, అవసరమైతే కార్పోరేట్ ఆసుపత్రులకు పంపించి సర్జరీలు కూడా చేయిస్తామన్నారు. కావున మహిళా ప్రయోజనకరమైన ఈ అవకాశాన్ని మండలంలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఇల్లందకుంట సర్పంచ్ కంకణాల శ్రీలత, ఎంపిటిసి దంసాని విజయ, డిప్యూటి డిఎంఆండ్‌హెచ్ఓ డాక్టర్ చందు, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏ.మోహన్‌రెడ్డి, పంజాల ప్రతాప్, సిహెచ్‌వో శ్యామల, హెల్త్ అసిస్టెంట్ వొల్లాల దామోదర్, రవీందర్, అజీజ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌టీలు సంజీవ్, ఈశ్వరమ్మ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# మంత్రి గంగుల అనర్హతపై, ఎమ్మెల్యే సీటు కోసం సింగ్‌కు ఆత్రుత

- తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన చరిత్ర రవీందర్‌సింగ్
- నేడు బండి సంజయ్‌కుమార్ కోర్టుకు హాజరవుతున్నారు
- బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్‌పై తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, మంత్రి గంగుల కమలాకర్ డిస్ క్వాలిఫై పై, కరీంనగర్ అసెంబ్లీ సీటు విషయంలో రవీందర్ సింగ్ ఆత్రుతతో ఉపన్నారని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ఎద్దేవా చేశారు. మంగళవారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ ఎమ్మెల్యే, మంత్రి గంగుల కమలాకర్‌పై ఎంపీ బండి సంజయ్‌కుమార్ వేసిన కేసు కోర్టు పరిధిలో ఉందని, ఎంపీ అమెరికా పర్యటనలో ఉన్నందున కోర్టుకు హాజరు కాలేకపోయరన్నారు. బుధవారం రోజున కేసు కోసం బండి సంజయ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారుచ చట్టాన్ని, న్యాయస్థానాలను గౌరవించే బండి సంజయ్ కుమార్‌పై రవీందర్ సింగ్ పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని పూర్తికాకముందే తొందరపడుతూ, ఆత్రుతతో రవీందర్ సింగ్ ఎందుకు వ్యాఖ్యలు చేస్తున్నారో బిఆర్ఎస్ నేతలు అర్ధం చేసుకోవాలన్నారు. తిన్నింటి వాసాలు లెక్కించిన చరిత్ర రవీందర్ సింగ్‌కు ఉందన్నారు. లోగడ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో బీజేపీ మద్దతు కోసం కార్యాలయాల చుట్టూ తిరిగి, బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా మాట్లాడి రాజకీయ లబ్ధి పొందాలనుకున్నది రవీందర్ సింగ్ అని గుర్తు చచేశారు. అలాంటి రవీందర్ సింగ్‌కు బండి సంజయ్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ముఖ్యంగా మంత్రి గంగుల కమలాకర్‌పై అనర్హత వేటు పడాలని, ఎట్టి పరిస్థితిల్లోనైనా కరీంనగర్ అసెంబ్లీ సీటు సాధించుకోవాలనే ఆరాటంతో రవీందర్ సింగ్ ఆత్రుత పడుతున్నారని, పార్టీలో తన అనుచర వర్గంతో చేయాల్సిన వసులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అందుకే తన అనుచర గనంతో మీడియా ముందుకు వచ్చి బండి సంజయ్ కుమార్‌పై పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కరీంనగర్‌లో బిఆర్ఎస్ అంతర్గత పోరుకు రవీందర్ సింగ్ చేస్తున్న కార్యక్రమాలే నిదర్శనంగా నిలుస్తాయన్నారు. అలాగే రాబోయే వినాయక చవితి దృశ్య వినాయక మండపాల ఏర్పాటు విషంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. హిందూ పండగలకు పెడుతున్న నిబంధనలు, ఆంక్షలు ఇతర మతాల పండుగలకు ఎందుకు ఉండవని ఆయన ప్రశ్నించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ఆన్లైన్‌లో అప్లై చేసుకునే నిబంధన పెట్టినట్టు ఇతర మతాల పండుగలకు ఇంతకుముందు ఆ నిబంధనలు ఎందుకు అమలు చేయలేదని దుయ్యబట్టారు. వినాయక మండపల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం విధిస్తున్న నిబంధనలు మార్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వినాయక నవరాత్రి ఉత్స వాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరపున తక్షణం తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, జనపట్ల స్వామి, కార్పొరేటర్లు బండ రమణరెడ్డి, దుర్దేటి అనూప్, జోన్ అధ్యక్షులు, అవుదుర్తి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, సుధాకర్ పటేల్, యువ మోర్చా మండల అధ్యక్షులు కుకట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## గులాబీ గూటికి బీజేపీ శ్రేణులు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఇరుకుల్ల, మొగ్దుంపురు గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం మంత్రి నివాసంలో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిప్పర్తి లక్షమయ్య, ఫ్యాక్స్ చైర్మన్ శ్యాం సుందర్‌రెడ్డి, జువ్వాడి రాజేశ్వరరావు, మారుతీ రావు, ఎండి.సర్వర్ దూర్షెడ్, ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పిల్లల హక్కుల పరిరక్షణపై అందరు అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి




**కరీంనగర్ ప్రభాతవార్త:** బాలల హక్కులు వాటిని సంరక్షించడంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బాలల హక్కుల కమీషన్ ఆధ్వరనంయలో ఏర్పాటు చేసిన ఆర్టిఈ యాక్ట్ 2009, సెక్షన్ 17, పాఠశాలలో కార్పోరల్ పనిష్మెంట్‌పై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి విద్యార్థులపై శారీరక దాడి, వారి హక్కులపై ప్రతి పాఠశాలలో, పిలల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి పరచాలని అన్నారు. ఐఏఎస్ శిక్షణలో జరిగిన ఘటనను గురించి వివరిస్తూ, 9వ తరగతి చదువుకుంటున్న విద్యార్థినికి వారి తల్లిదండ్రులు చేస్తున్న వివాహాన్ని ఆపడం కొరకు, విద్యార్థిని పాఠశాలలో ఇచ్చిన అవగాహన కార్యక్రమం ద్వారా ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆధారంగా ఆమె పెండ్లిని ఆపుకోగలగడం మాత్రమే కాదు ఆమే బాగా చదువుకొని ఇప్పుడు ఓ డాక్టర్ అయిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను ఇంకా తీసుకువెళ్లి బాల్యవివాహాలను సంపూర్ణంగా నిర్మూలించాలని అన్నారు. రాష్ట్ర బాలల పరిరక్షణ సభ్యులు దేవయ్య మాట్లాడుతూ.. బాలల హక్కులను కాపాడాల్సి న బాధ్యత అందరిపై ఉంటుందని, బాలలేవరిని బాలకార్మికులు కాకుండా చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో, సమీపంలో మాదక ద్రవ్యాలు లేకుండా చూడాలని, దండనలతో కూడిన విద్యను అందించకూడదని, సామాజిక అంతరాలను గురించి మాట్లడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, జాతీయ బాలల పరిరక్షణ సభ్యులు చిట్టిబాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు ధనలక్ష్మి, డిడబ్ల్యూఓ సరస్వతి, జడ్పి ఇన్చార్జి సీఈఓ పవన్ కుమార్, విద్యాధికారులు, మోడల్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమెలో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెకు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్య పరిష్కారం చేయాల్సింది పోయి కవ్వింపు చర్యలుకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అప్రజాస్వామిక పద్ధతుల్లో అంగన్వాడీ కేంద్రాలు తాళాలు పగలకొట్టడం చౌరబాటు దారుల చర్య అని అభివర్ణించారు. ప్రభుత్వం తాత్సా రం చేయకుండా అంగన్వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటికెరెడ్డి బుచ్చన్న యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, డిహెచ్ పిహెచ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తల్లపెఎల్లి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రమాండ్లపల్లి యుగేందర్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్ప్ అసొసియేషన్ ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.రజిత, నాయకులు కె.అరుణ, అనురాద, విజయ, రాజాదేవి, శారద, పద్మ, శైలజ, కవిత, అంజలి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లాగా కరీంనగర్

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు అరికెల దేవయ్య

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లాగా కరీంనగర్‌ను తీర్చిదిద్దాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు అరికెల దేవయ్య అన్నారు. జాతీయ బాలల హక్కుల కమిషన్ ఆదేశాల మేరకు నగరంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహ, బాలసదనాలను ఆయన మంగళవారం సందర్శించారు. బాలసదనంలో వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ చిన్నారులతో మాట్లాడుతూ.. చదువుపై దృష్టి పెట్టాలని, విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. అనంతరం భగత్‌నగర్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా బాలల సంరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందితో సమన్వయ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని విభాగాలు కలిసికట్టుగా ఒక ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. అప్పుడు కరీంనగర్ చైల్డ్ ఫ్రెండ్లీగా తయారవుతుందని అన్నారు. ఈ విషయమై అన్ని పాఠశాలలో అవగాహన కార్యక్రామలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, సభ్యులు విజయ్, కళింగశేఖర్, రాధమ్మ, డిసిపిఓ శాంత పాల్గొన్నారు.



# జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులర్ ఉత్తర్వులు

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :** మండల వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు 8మందికి రెగ్యులర్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి గంగుల మకలాకర్ చేతులమీదుగా ఉత్తర్వులు అందుకున్నారు. మండల పరిధిలోని లలితాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి(పవన్‌కుమార్,) లక్ష్మీపూర్ పంచాయతీ కార్యదర్శి రాకేష్, జగ్గయ్యపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, మద్దికుంట పంచాయతీ కార్యదర్శి దీపక్‌గౌడ్, పచ్చునూర్ పంచాయతీ కార్యదర్శి అమృతవర్షిని, పెద్దూరుపల్లి పంచాయతీ కార్యదర్శి స్వప్న, దేవంపల్లి పంచాయతీ కార్యదర్శి శాశ్వత, శంషాబాద్ పంచాయతీ కార్యదర్శి ప్రసన్నను జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసినట్లు ఎంపీడీఓ దివ్యదర్శన్‌రావు తెలిపారు. జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు, మానకొండూర్ ఎంపీడీఓ దివ్యదర్శన్‌రావు, ఎంపీఓ రాజేశ్వర్‌రావు, ప్రభుత్వానికి ధన్యవాధాలు తెలుపుతూ, పంచాయతీ కార్యదర్శులకు అభినందనలు తెలిపారు.



## వాహనాల దారి మళ్లింపు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:** సెప్టెంబర్ 15న కొత్తపల్లిలోని మెడికల్ కళాశాల ప్రారంభోత్స వాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులతో రేకుర్తి నుండి మెడికల్ కళాశాల వరకు భారీ ర్యాలీని నిర్వహించనున్న తరుణంలో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా జగిత్యాల నుండి విచ్చే వాహనాలను వెలిచాల ఎక్స్ రోడ్డు బైపాస్ నుండి చింతకుంట, రేకుర్తి, కరీంనగర్ వెళ్ళే విధంగా అదేవిధంగా కరీంనగర్ నుండి జగిత్యాల మార్గంలో వెళ్లే వాహనాలను రేకుర్తి, చింతకుంట బైపాస్ మీదుగా వెలిచాల ఎక్స్ రోడ్డు మీదుగా జగిత్యాల వెళ్ళే విధంగా వాహనాలను మళ్లించడం జరుగుతుందని, ఈ విషయాన్ని వాహన దారులు, ప్రజలు గమ నించగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఒక ప్రకటనలో తెలిపారు.



# కమలాపూర్‌ను మున్సిపాలిటీగా.. శనిగరం, ఉప్పల్ మండలాలుగా ఏర్పాటుకు ఎమ్మెల్సీ కౌశిక్ హామీ..

**- చల్లారిన ప్రజల పోరాటం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



ఒకనాడు కరీంనగర్ పాత జిల్లా పరిధిలో ఉన్న హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం పునర్విభజనలో హన్మకొండ జిల్లా పరిధిలోకి వెళ్లింది. కమలాపూర్ మండలంలోని శనిగరం మేజర్ గ్రామపంచాయితీని, జమ్మికుంట మండలంలోని వావిలాల మేజర్ గ్రామపంచాయితీని, వీణవంక మండలంలోని చల్లూర్ మేజర్ గ్రామపంచాయితీని ప్రజ పరిపాలన సౌలభ్యం కోసం మూడు కొత్త మండలాలుగా ఏర్పాటు చేస్తామని విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో వెల్లడించారు. మంగళవారం కమలాపూర్ మండలం ఉప్పలపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభోత్సవానికి విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హజరై ప్రారంభించారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్ మేజర్ గ్రామపంచాయితీ, మండలానికి కావల్సిన అన్ని అర్హతలు ఉన్నాయని, రైల్వే స్టేషన్, అర్టీసీ బస్టాండ్, వ్యాపార సంస్థలు, గిడ్డంగులతో పాటు ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు, ప్రభుత్వ భూములు, అన్ని ఉన్న ఉప్పల్ మేజర్ గ్రామ పంచాయితీని మండలంగా మార్చాలంటూ గత నెల రోజులుగా ఉప్పల్ గ్రామంలో జెఎసిగా ఏర్పడ్డ అన్ని రాజకీయ పార్టీల నేతలు మండలం ఏర్పాటు చేయాలని నిరసన తెలుపుతూ చేస్తున్న పోరాటంలో భాగంగా ఎదో ఒకటి స్పష్టం చేయాలని అధికార పార్టీ నేత విప్ కౌశిక్‌రెడ్డికి 12వ తేది మంగళవారం గడువు పెట్టడంతో కౌశిక్‌రెడ్డి చేసేది లేక ప్రగతిభవన్ అధికార వర్గాలతో హైద్రాబాద్‌లోని పెద్దలతో సంప్రదింపులు చేసి పెద్దల హామీ తీసుకున్న మేరకు కమలాపూర్‌లో కార్యక్రమంలో పాల్గొన్న పాడి కౌశిక్‌రెడ్డి ప్రజల అభీష్టం మేరకు కమలాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయితీలను కమలాపూర్‌ను మున్సిపాలిటీగా మారుస్తామని, ఉప్పల్, శనిగరం మేజర్ గ్రామ పంచాయితీలను మండలాలుగా మారుస్తానని కౌశిక్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ మండలాల ఏర్పాటు కోసం ప్రజలు చేస్తున్న అందోళనలు విరమించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు అక్కడే ఉన్న మండల పోరాట కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ప్రజలకు మాట ఇస్తే మాట తప్పనని, మడమ తిప్పనని, కౌశిక్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. కమలాపూర్ పెద్ద చెరువును సిద్దిపేట చెరువు టూరిస్ట్ స్పాట్ మాదిరిగా మారుస్తానని, ఇల్లందకుంట రాములోరి ఆలయాన్ని టెంపుల్ సిటీగా తీర్చిదిద్దుతానని, కమలాపూర్‌లో స్పోర్ట్స్ స్టేడియం, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు, జమ్మికుంటలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి, హుజురాబాద్‌లో మినీ కలక్టరేట్ భవనం ఏర్పాటు చేస్తామని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. కేసీఆర్ రాష్ట్రంలో మూడోవసారి ముఖ్యమంత్రిగా విజయం సాధించబోతున్నాడని, హుజురాబాద్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురబోతున్నదని, ఆయన ఆశీస్సులతో మీకు ఈ హామీలు ఇవ్వడం జరుగుతుందని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపిపి తడక రాణి, జెడ్పిటిసి లాండిగ కళ్యాణి, సింగిల్‌విండో చైర్మన్ పేరాల సంపత్‌రావు, ఎంపిడివో పల్లవి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బోల్లపెల్లి ఉమ, బిఆర్ఎస్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారయణ రావు, ఇంద్రసేనారెడ్డిలతో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసీలతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# పత్తి పంటలో సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించిన బిసిఐ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఆర్థిక సహాయంతో కేశవపూర్ ఎఫ్‌పిసిఐ వారి సహకారంతో బిసిఐ పత్తి ప్రాజెక్టు ద్వారా శిక్షణ కేంద్రం గంద్రపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్, రాకేష్ మాట్లాడుతూ.... పత్తి పంటలో వచ్చే గులాబీ రంగు పురుగు గురించి వివరించారు. పత్తి పంటలో ఎకరానికి ఆరు లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలని, వేప నూనె పిచికారి చేసుకోవాలని, వేసవిలో దుక్కులు దున్నుకోవాలని, పత్తి చేను చుట్టూ కంది వేసుకోవాలని అన్నారు. అలాగే పత్తిలో అంతర పంటలు వేసుకోవాలని అన్నారు. అలాగే పత్తిలో అంతర పంటలు వేసుకోవాలని సూచించారు. అలాగే క్రిమిట్ పేస్టు ఎకరానికి ఒకటి పెట్టుకోవాలని తెలిపారు. అకాల వర్షం వల్ల పత్తిలో పూత కథ రాలిపోవడం జరుగుతే సూక్ష్మ పోషకాలు ఉన్న మందులు పిచికారి చేయాలని, పత్తిలో నీరు నిల్వ ఉండకుండా చిన్న చిన్న కాలువలు తీసుకోవాలని సూచించారు. పత్తి ఏరేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు పిచికారి చేసేటప్పుడు ఆప్రాన్ మాస్క్



ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సహాయకుడు కె. అనిల్, గ్రామ రైతులు, గ్రామ సర్పంచ్ పద్మ సమ్మారావు, గ్రామ కారోబార్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో వైద్య పరీక్షలు

**- మండల వైద్యాధికారి సాయికృష్ణ**

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు మంగళవారం మండల వైధ్యాధికారి సాయికృష్ణ, వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులకు సరైన సమయంలో ఆహారాన్ని అందించాలని కేజిబివి సిబ్బందికి సూచించారు. రక్తహీనత, పెరుగుదల, పరిశుభ్రం, పోషక ఆహారం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు సరైన సమయంలో ఆహారాన్ని అందించాలని, పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తేనే పౌష్టికంగా ఉంటారని సూచించారు. అంటువ్యాధులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. విద్యార్థులు ఎత్తు, బరువులు కొలిచి, అనారోగ్యంగా ఉన్న విద్యార్థినీలకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రత్యేక అధికారి మంకు వనిత, వైద్య సిబ్బంది అర్చన, విజయ, ఆశా కార్యకర్తలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

**- చొప్పదండి బిఎస్‌పి ఇంచార్జీ మంద రవీందర్**

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ నిరవధిక దీక్ష శిబిరాన్ని చొప్పదండి బిఎస్‌పి ఇంచార్జీ మంద రవీందర్ సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ మద్ధతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఉద్యోగం పర్మినెంట్ చేసి, కనీస వేతనం 26వేలు చెల్లించాలని, గ్రాట్యూటీ అమలు చేసి, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కల్పించి, పెన్షన్ పెంపు లాంటి తదితర డిమాండ్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, స్వరాష్ట్రంలో సమ్మెలు ఉండవని కేసీఆర్ మోసం చేశాడని, అంగన్‌వాడీలను ఇలానే మోసం చేస్తే రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ కోశాధికారి గజ్జెల కృష్ణ మురళి, నాయకులు మల్యాల మండల కోశాధికారి రూపేష్, నాయకులు సాయి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# గీత కార్మిక సంఘ భవనానికి నిధుల మంజూరుకై ఎమ్మెల్యేకు వినతి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం గొర్రెగుండం గ్రామంలో గీత కార్మిక సంఘం భవనం ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా పై కప్పు గాలికి ఎగిరిపోయి భవనం శిథిలావస్థకు చేరుకుందని నూతన సంఘ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు కోరుతూ మంగళవారం గీత కార్మిక సంఘ నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కు విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వినతి పత్రం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెగుండం ఉప సర్పంచ్ అన్నపు తిరుపతి, సంఘం డైరెక్టర్ గుర్రం శేఖర్, నాయకులు మల్కాపురం రాజేందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న సన్నిధీలో పొటెత్తిన భక్తులు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్ధీతో పొటెత్తింది. శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరసరాలని రద్ధీ మాయమైంది. ఆలయం క్యూలైన్లు పూర్తిగా నిండిపోగా, భక్తులకు స్వామి వారి దర్శనానికి ఆలయ ఆవరణ లో లైన్లలో నిలబడ్డారు. కాగా వాహనాల పార్కింగ్ కోసం భక్తులు ఇబ్బంది పడ్డారు.

# ఓబులాపూర్‌లో ఘనంగా వీరభద్ర స్వామి జాతర

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో శ్రీ గండి వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం ఘనంగా జాతర జరిగింది. ప్రతి ఏటా ఆలయంలో నిర్వహించే జాతర సందర్భంగా చుట్టుపక్కల నుండి వందలాదిమంది భక్తులు హజరై శ్రీ స్వామివారి సన్నిధీలో మొక్కులు తీసుకుని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ఓబులాపూర్ సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం, రామన్నపేట సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి, మల్యాల గణేష్ లు స్వామివారిని దర్శించుకున్నారు.

# దళితుల సంక్షేమం కోసం పాటు పడే ఏకైక పార్టీ కాంగ్రెస్

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**- ముర్మూర్ గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్‌లో చేరిక**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దళితుల సంక్షేమం కోసం పాటు పడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. అంతర్గాం మండలం ముర్మూర్ గ్రామంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ గజ్జెల్లి శంకర్, గుడిసెల దుర్గయ్య, జూల రవి ఆధ్వర్యంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దళితులు, మహిళలు, పెద్దలు వంద మంది కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మంగళ వారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీకండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని, కానీ గడిచిన 9 ఏళ్లలో ఉద్యోగాల భర్తీ, మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం విషయంలో పదే పదే మోసం చేస్తూ వస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు అనేక పథకాలు, రేషన్ షాపులో 9 రకాల నిత్యవసర సరుకులు, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు 4వేల పెన్షన్, ఆరోగ్య శ్రీ 5లక్షల వరకు, గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, దళిత ప్రతి నిరుపేద కుటుంబానికి అంబేద్కర్ బంధు పథకం కింద 12లక్షలు, దళితులకు అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ వస్తే వస్తాయని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం మాయ మాటలతో మోసం చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. నిరంతరం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఉరిమెట్ల రాయలింగు, బిసి సెల్ అధ్యక్షులు పెండ్యాల మహేష్, ఎంపిటిసి కొక్కెర రమేష్, మండల ఇన్‌ఛార్జి పెంద్రు హనుమాన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు గొర్రెవంద, గాదె సుధాకర్, మడ్డి తిరుపతి, బరుపాటి శ్రీనివాస్, సింగం కిరణ్, అప్పల రాజేందర్, మాధవ రావు, బాదరవేణి రవి, నక్క రాజ్‌కుమార్, అబ్దుల్ మెహరాజ్, ఒల్లెపు సాయి తదితరులున్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రుత్సవాలు జరుపుకోవాలి

**- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్**

**- గణేష్ మండపాల నిర్వహాకులతో సమావేశం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రుత్సవాలు జరుపుకోవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ సూచించారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వహాకులతో మంగళవారం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం, రామగిరి మండలంలో వినాయక పందిళ్ళు, మండపాల ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వహాకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాలని తెలిపారు. అనుమతి కోసం మీ సేవ కేంద్రంలో లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించిన తరువాత అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ఎలక్ట్రిసిటీ శాఖ నుంచి ముందుగా పొందిన అనుమతి పత్రాలతోపాటు అన్ని వివరాలు ఉన్న ఆర్జీని అందించాలని వెల్లడించారు. పండుగ రోజు నుంచి జరిగే ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

### నియమ, నిబంధనలు, ముందస్తు జాగ్రత్తలు...

వినాయక విగ్రహ ప్రతిష్ట పందిళ్లను ఏర్పాటు చేసుకోవ డానికి, ఊరేగింపునకు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని, పందిళ్ల ఏర్పాటుకు పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ అధికారి మండపాల ఆర్గనైజింగ్ కమిటీ వారికి 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆర్గనైజింగ్ కమిటీ వారికి ఏ విధమైన సమస్య, సందేహాలు వచ్చిన ఈ గ్రామ పోలీసు అధికారిని గానీ, పోలీస్ స్టేషన్‌లో గానీ, లేక డయల్ 100ను సంప్రదించాలని పోలీసులు సూచించారు. మండపాల వద్ద శబ్ద కాలుష్యం లేకుండా ఉండే విధంగా స్పీకర్లను ఉపయోగించాలని సూచించారు.

### రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు స్పీకర్లు బంద్

లౌడ్ స్పీకర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని, విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని, మండపాలలో దీపా రాధనల వలన అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరగ కుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలని, భద్రత కోసం రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండాలని, మండపాల వద్ద ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకొని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి పందిరి వద్ద నిర్వహకులు సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపం పటిష్టతను దృష్టిలో ఉంచుకొని పూజ నిర్వహించే సమయంలో మండపంపై ఎక్కువ మంది జనం లేకుండా చూడాలని సూచించారు.

### ఫ్లెక్సీలు రోడ్డుపై పెట్టొద్దు

విగ్రహ పందిళ్ల చుట్టూ పక్కల వాహనాల పార్కింగ్ చేయరాదని, పందిళ్లకు దూరంగా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని, వినాయక పందిళ్ళ గానీ, విగ్రహం పెట్టె ప్రదేశం గానీ రోడ్డుపై ఉండరాదని, బ్యానర్లు కానీ, ఫ్లెక్సీలు రోడ్డుపైన పెట్టరాదని, వినాయక పందిళ్ల వలన ఎటువంటి ట్రాఫిక్‌ఇబ్బంది కలిగించరాదని, పరిసర ప్రాంతాల్లో అనుమానిత కొత్త వ్యక్తుల సమాచారం గురించి గానీ, వదిలి వేసిన వస్తువుల గురించి గానీ ఉత్సవ నిర్వహకులు వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు.

### అర్జీదారుడిదే బాధ్యత

విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగిం చడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదని, ఊరేగింపు సమయంలో పోలీసుల అనుమతి లేకుండా వేషాధారణలు, ఎక్కువ శబ్దం వచ్చే వాయిద్యాలు అనగా డిజె అనుమతిలేదని, పందిళ్ల వద్ద ఊరేగింపు సమయాల్లో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరగకుండా మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వహకులు బాధ్యత వహించాలని సూచించారు. విగ్రహ ఊరేగింపు సమయంలో భారీ వాహనాలు పెట్టరాదని, నిమజ్జన ఊరేగింపునకు అనుమతించిన సమయం, రూట్ ఖచ్చితంగా పాటించాలని, ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా రద్దీని నివారించేందుకు భద్రత కోసం తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వహకులు ఏర్పాటు చేసుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు కార్య నిర్వహకులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోసిఐ 2 అప్జలుద్దీన్, ఎస్ఐ మధుసూదన్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణా రెడ్డి, ఎఎస్ఐ సుధాకర్, ప్రవీణ్, సురేష్, ఇమ్రోజ్, భార్గవ్, మల్లేష్, శ్రీనివాస్, వినాయక మండపాల కమిటీ సభ్యులు సొప్పదండి దుర్గా ప్రసాద్, పోకిరిరాజు, దాసరి శ్రీనివాస్ గౌడ్, బుర్ర మల్లేష్, ప్రశాంత్ గౌడ్ తదితరులున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాం

**- బాల్ రెడ్డి**

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కోరుతుంది మార్పు మీరే ఇవ్వాలి సరైన తీర్పు అనే నినాదంతో హస్తం మన నేస్తం అని ప్రచారం చేస్తూ గడపగడపకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు డిక్లరేషన్, యువత డిక్లరేషన్, రైతులకు రుణ మాఫీ, ఇలా కాంగ్రెస్ పార్టీ చేయబోయే పనులకు సంబంధించిన కరపత్రాలను గడప గడపకు పంచుతూ ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఢిల్లీలో ఎఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేను ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మంగళవారం కలిశారు. రామగుండం నియోజక వర్గం నుంచి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. దీనికి సాను కూలంగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయతో పాటు ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి ఆర్‌డి.చంద్రశేఖర్ ఉన్నారు.

## శిక్షణ పొందిన అభ్యర్థులకు పరీక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 సిఎస్‌ఆర్‌లో భాగంగా 2022-23లో నిర్వహించిన 16 వృత్తి శిక్షణ తరగతులకు సంబంధించి ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు మంగళవారం స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో వ్రాత పరీక్షలను నిర్వహించారు. ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరై పరీక్షలను ప్రారంభించారు. మొత్తం 225 మంది పరీక్షలు రాశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి శ్రీనివాస్, ఆర్జీ 1 సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ జి.హనుమంత రావు, ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం కో ఆర్డినేటర్ డి.శివ కుమార్, డిఈవో నరేష్, సేవా సమితి కో ఆర్డినేటర్ మేడి తిరుపతి, కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ నగునూరి రవి కుమార్, సేవా సమితిసభ్యులు తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ మంగళవారం ముత్తారం గ్రామంలో పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించారు. కేశనపల్లి గ్రామంలో మంథని ప్రశాంత్ మరణించగా, ఆయన భౌతిక కాయాన్ని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ సందర్శించి, నివాళి అర్పించారు. అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఈసంపల్లి మధునక్క మరణించగా, ఆమె మృతదేహాన్ని కూడా సందర్శించి నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. మచ్చుపేట గ్రామంలో ఎరికిల్ల జంగయ్య, పందిళ్ల రాధ ఇటీవల మృతి చెందగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి, నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా లక్కారం, గంగపల్లి మల్లమ్మ ఇటీవల కాలంలో మరణించగా, దశ దిన కర్మ కార్యక్రమంలో ఆమె పాల్గొని, మృతుల కుటుంబాలను పరామర్శించారు.

# ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష

**జగిత్యాల ఎమ్మెల్యే**

**డా.సంజయ్ కుమార్**

సారంగాపూర్,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆకాంక్ష అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.సారంగాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,లైబ్రరీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ ప్రారంభించినారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య మహిళ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆరోగ్య మహిళా పథకంలో భాగంగా 8 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని,షీ టీమ్స్ ద్వారా మహిళలకు భద్రత కల్గిస్తున్నామని,కళ్యాణలక్ష్మి,కెసిఆర్ కిట్,అమ్మఒడి



వాహనం,డబుల్ బెడ్‌రూం,గృహలక్ష్మి, తదితర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎమ్‌ఎచ్‌వో శ్రీధర్,కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్‌రావు,ఎంపిపి కోల జమున, శ్రీనివాస్,జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గుర్రాల రాజేంద్రరెడ్డి, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కొలుముల రమణ,డిప్యూటీ డిఎమ్‌ఎచ్‌వె జైపాల్‌రెడ్డి,ముక్క శంకర్,సుధాకర్‌రావు, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, మహిళలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటా సర్వే, వైద్య పరీక్షలు



**వెల్దిలో రెండవరోజు వైద్య శిబిరం**

**మానకొండూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బియబాని తెలిపారు. మండల పరిధిలోని వెల్ది గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కమిటీ హాల్ వద్ధ వెల్ది ప్రాథిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రెండవరోజు ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. వైద్య, మలేరియా సిబ్బంది నాలుగు టీంలుగా ఇంటింటా తిరుగుతూ కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయాలు తెలుసుకుంటూ సర్వే చేశారు. ఇంటి ఆవరణలో కూలర్లు, కుండల్లో, వాహనాల టైర్లల్లో నిలిచిన నీటిని, గుంతలను తొలగిస్తూ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. అలాగే ఇటీవల డెంగ్యూ జ్వరంతో మృతిచెంది, రుద్రవరం అజయ్ కుటుంబ సభ్యుల ఇంటివద్ధకు వైద్య సిబ్బంది వెళ్లి మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించగా అందరికీ నెగిటీవ్ వచ్చినట్లు తెలిపారు. గ్రామస్తులు వ్యాధుల పట్ల ఆందోళన చెందవద్దని, ఎవరైన అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యుల సలహా మేరకు పాటిస్తే ఎంతటి రోగమైన నయమవుతుందని అన్నారు. వైద్య శిభిరంలో బిపి, షుగర్, వివిధ రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వెల్ది డాక్టర్ బియబాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జబేర్, ఇజాజ్, జీవన్‌రెడ్డి, అన్నాపూర్ణ, ఎల్.టి శ్రీలత, మలేరియా సూపర్‌వైజర్ రామనాథం, ఏఎన్‌ఎం సుమతి, స్వప్న, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుర్

విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటిపరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నపుడే ఆరోగ్యంగా జీవిస్తామని వెల్ది గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలో ఇటీవల డెంగ్యూ జ్వరంతో అజయ్ అనే యువకుడు మృతిచెందిన విషయం తెలిసిందే. యువకుడు అజయ్ డెంగ్యూ జ్వరంతో మృతిచెందడంతో గత నాలుగురోజులుగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మురికి కాలువలను శుభ్రపరుస్తూ గంతలలో నిలిచిన నీటిని తొలగిస్తూ బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు స్ప్రే చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీసాయికుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎవరైన అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రికి చేరుకొని వైద్య పరీక్ష నిర్వహించుకోవాలని వ్యాధుల పట్ల నిర్లక్ష్య చేయవద్దన్నారు. గ్రామంలో మరో నాలుగురోజులపాటు వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య శిభిరాన్ని గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఠాణా దివస్

గంభీరావుపేట, ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ఠాణా దివస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఠాణా దివస్ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయి వారి సమస్యలు పరిష్కరించే లక్ష్యంగా ప్రతీ నెల మొదటి వారంలో ఒక రోజున పోలీస్ స్టేషన్‌లో ఠాణా దివస్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వారి సమస్యల పరిష్కరించి, వారికి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగేలా దివ్యాంగులు, వృద్దులు దూర ప్రాంతాల నుండి తన కార్యాలయానికి రాలేని వారి వద్దకే పోలీస్ సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఇట్టి కార్యక్రమం ఏర్వాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ పోగ్రామ్స్ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారితో మమేకమై గ్రామాల్లోని శాంతి భద్రతల పరిరక్షణకై కృషి చేస్తున్నట్లు వివరించారు. ఠాణా దివస్ ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు నేరుగా స్వీకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకుని అట్టి సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. సమస్యలు పరిష్కారం జరిగేంతవరకు ఎప్పటీకప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మహిళ, కుటుంబ సమస్యలు జిల్లా షీ టీమ్, సఖీ సెంటర్‌కు రాయడం జరిగిందని తెలిపారు. కొన్ని ఫిర్యాదులు ఇరు వర్గాల వారిని పిలిపించి సమస్యలు పరిష్కరించినట్లు, సివిల్ సమస్యలు



ఉన్న ఫిర్యాదుదారులకు కోర్టుకు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. కోర్టుని ఏ విధంగా సంప్రదించాలో లీగల్ సర్వీసెస్ అధారిటీ వాళ్లతో మాట్లాడి అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ స్వయంగా తమ దగ్గరికి వచ్చి ఓపికతో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించడం పట్ల అర్జీదారులు ఈ సందర్భంగా హర్షించారు. ఇట్టి కార్యక్రమంలో సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ మహేష్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



సారంగాపూర్,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఇబ్రహీం సతీమణి జరినా బేగం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్ పరామర్శించారు. వెంట కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రామచంద్రరావు,జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి,రైతుబంధు జిల్లా సభ్యులు కొలుముల రమణ,వైస్ ఎంపిపి సురేంధర్,మండల యూత్ అధ్యక్షులు మదన్,ఉప సర్పంచ్ రాజేశం, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్,జాగృతి నాయకులు మహేష్, సంగీత్, మాజీ సర్పంచ్ నారాయణరావు తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్సీ కవిత జగిత్యాల రాక

**ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రానికి ఎమ్మెల్సీ కవిత బుధవారం రానున్నారు.నిజామాబాద్ రోడ్‌లో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సందర్బంగా సభా ఏర్పాట్లను జగిత్యాల పట్టణ నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## పంచాయతీ రాజ్ శాఖ ఉప కార్యనిర్వాక ఇంజనీర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీ రాజ్ శాఖ వారి ఉప కార్యనిర్వాక ఇంజనీర్ కార్యాలయం,నిఘా,నాణ్యత నియంత్రణ ఉపవిభాగం జగిత్యాల కార్యాలయాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లు. పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్

- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి
- తెట్టెకుంటలో డీఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్





వేములవాడటౌన్, ప్రభాతవార్త :

శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెట్టెకుంటలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజల్లో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ, గ్రామాలలో, కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు గానీ నేరస్తులు కానీ వచ్చి [illegible] తీసుకుంటున్నారా అనే విషయం తెలుస్తుందని, నేర రహిత గ్రామాలుగా చేయడమే ఉద్దేశ్యమన్నారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలాలచే విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి పేపర్లు లేని, సరైన నెంబర్ ప్లేట్లు లేని 34 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్ చేయడం జరిగిందని, సంబంధించిన వాహనదారులకు సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్లాలని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్‌సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు లేదా 100 డయల్‌కు కాల్ చేసి సమాచారం అందిస్తే వెంటనే చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందన్నారు. భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే ఫోన్ త్వరితగతిన రికవరీ చేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి, గుడుంబా రవాణా విక్రయాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు కరుణాకర్, కృష్ణకుమార్, ఎస్ఐ, ఆర్ఎస్ఐలు డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రంగస్థల కళాకారులకు సత్కారం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు నుంచి విచ్చేసిన రంగస్థల కళాకారులకు జిల్లా సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. వేములవాడ నృత్యకళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయంలో కళాకారుల సమావేశం నిర్వహించగారు. ఈ సందర్భంగా శ్రీసుమధుర నాట్యమండలి కొవ్వూరు నెల్లూరు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు రంగస్థల నటులు షేక్ కుద్దూస్ భాష, కళాపోషకులు పోతినేని వెంకటేశ్వర్లు, రంగస్థల నటులు ఆస్ట్రాలజిస్ట్ వై.వెంకటరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత శ్రీరాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకొని సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించిన అనంతరం కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి మాట్లాడుతూ నవంబర్ నెలలో రెండు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రంగస్థలం కళాకారుల సమావేశం నిర్వహిస్తా మన్నారు. అందులో కళారంగంలో 50 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా షేక్ కుద్దూస్ గారిని సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రెండు రాష్ట్రాల రంగస్థల కళాకారుల సమావేశంలో రాజన్న



సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య నుండి పది మంది కళాకారులను ఆహ్వానించేందుకువ ఇచ్చేసిన రంగస్థల కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, సంస్థ గౌరవ సలహాదారులు బుజ్జ కనకయ్య, జిల్లా అధ్యక్షులు సావనపెల్లి శ్రీనివాస్, సేవా సంస్థ అధ్యక్షులు మాన్వాడ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సంస్థల సమాఖ్య సభ్యులు వనం రాజయ్య, డొంగరి, లక్ష్మిరాజం, నాదమునుల రామారావు, గరిగంటి చంద్రయ్య, మిద్దె వినీత్, మామిళ్ల సత్తయ్య, అన్నారపు హరీష్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడిని వెంటనే విడుదల చేయాలి

- అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి
- తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్‌రావు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు అక్రమ అరెస్ట్ రిమాండ్ చేయడాన్ని నిరసిస్తూ తంగళపల్లి మండల ఏంద్రంలో వైయస్ జగన్ దిష్టిబొమ్మను టిడిపి నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆవునూరి దయాకర్‌రావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్‌లో వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం చంద్రబాబు నాయకుడు మీద తప్పుడు కేసులు పెట్టడాన్ని తెలుగుదేశం పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బేషరతుగా బాబును తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తంగళపల్లి మండల అధ్యక్షులు కడారి రాంరెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్‌గౌడ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వడ్లూరి రాజాం, ప్రధాన కార్యదర్శి పయ్యావుల లక్ష్మణ్, గ్రామశాఖ అధ్యక్షులు గ్యాద సత్తయ్య, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి కోడం దత్తాద్రి, మండల కార్యదర్శి కందుకూరి మహేష్, మండల ఉపాధ్యక్షులు పంజా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలి

- ఎంపీపీ పడగల మానస

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లిలోని కేజీబీవీ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాకారుల ఎలక్షన్ కార్యక్రమానికి ఎంపీపీ పడగల మానస ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. జిల్లా స్థాయిలో ఎన్నికై మండలానికి పేరు తీసుకురావాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చదువుతో పాటుగా, క్రీడలకు పెద్దపీట వేస్తున్న తరుణంలో విద్యార్థులందరూ క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, స్థానిక సర్పంచ్ ముడారి పోచయ్య, ఎస్ఎంసి చైర్మన్ కందుకూరి రామాగౌడ్, ఏఎంసి డైరెక్టర్ సద్ద రోజా, జిల్లా క్రీడాధికారి ఆజ్మీరా రాందాస్, హెచ్ఎం దూస గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయులు పద్మశ్రీ, దేవత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి

- సంకేపల్లిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సంకేపల్లి గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి, బిఆర్ఎస్‌కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. సంకేపల్లి గ్రామంలో కాలినడక నడుస్తూ ప్రజలందరినీ పలకరించారు. కాంగ్రెస్‌పార్టీ వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిసి బిడ్డగా తనను ఆదరించి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బద్ధి పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద ్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆటపాటలతో అమ్మవారి ఆలయానికకి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కళ్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

# శిథిలావస్థలో ఉన్న ఇంటికి పరదను అందించిన కాంగ్రెస్ నాయకులు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని రామన్నపల్లె గ్రామానికి చెందిన పన్యాల బాపురెడ్డి భూమవ్వల ఇల్లు వర్షం కారణంగా శిథిలావస్థకు చేరుకోగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వారికి పరదాను అందించారు. ఈ సందర్భంగా బాధితులు పరదాను అందించిన కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు, మండల యూత్ ఉపాధ్యక్షులు గుండవేని మహేష్, సురేష్, సంపత్, శ్రీశైలం, దేవయ్య, రాజు, వేగం, శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని పివోపి విగ్రహాలపై యూత్‌కాంగ్రెస్ అవగాహన ర్యాలీ

మంథని - ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసుకునే వినాయకుని విగ్రహాలను పివోపి విగ్రహాలు కాకుండా పర్యావరణాన్ని కాపాడే మట్టివిగ్రహాలను ఏర్పాటు చేసి పూజించాలని కోరుతూ యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్య ంలో మంగళవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలనుండి అంబేద్కర్ చౌరస్తావరకు ఈ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పివోపి వి గ్రహాలతో పర్యావరణం కాలుష్యానికి గురవుతుందన్నారు. మట్టివిగ్రహాలను పూజించుకోవాలన్నారు. వినాయక చవితి సందర్భంగా ఇండ్లల్లో ఏర్పాటుచేసుకునే చిన్న చిన్న మట్టివిగ్రహాలను పండుగ రోజున పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, యూత్‌కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జీ బండ కిషోర్‌రెడ్డి, కౌన్సిలర్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, నాయకులు ఆజీంఖాన్, కిషన్, వేలు ్వల రాజు, అబ్దుల్ అలీం, ఎజాజ్, ఖాజామోయినోద్దీన్, బండారి ప్రసాద్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, కెక్కెర్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం గత రెండు రోజుల నుండి సమ్మెచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమస ్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారిని రెగ్యులర్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మంథనిలో సమ్మెచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యో ్యగుల శిభిరాన్ని ఆయన సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యో ్యగులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని వారికి కనీస వేతనం రూ. 26వేలుగా చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ పెంపు ఇతర సమస్యలనున వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. 60 సంవత్సరాలు నిండిన వారు వాలెంటరీ రిటైర్డ్మెమెంట్ కోరితే రూ. 5లక్షలతో పాటు వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. అంగన్‌వాడీలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయని పక్షంలో బిజెపి ఆధ్వర్య ంలో అంగన్‌వాడీల పక్షాన ఆందోళన చేస్తామన్నారు. అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేష్, బిజెపి నాయకులు కోరబోయిన మల్లికార్జున్‌పటేల్, ఎడ్ల సదాశివ్, ఊదరి కొమురయ్య, బూడిద రాజు, కాసిపేట అనిల్, బోసెల్లి శంకర్, కురుమ శేఖర్, తోట నాగరాజు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రి ఏర్పాట్లపై నగర పాలక కార్యాలయంలో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త

రామగుండం నగరంలో గణేష్ నవరాత్రి ఉత్స వాలటు, గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించడానికి ఈ నెల 14న గురువారం సాయంత్రం 4గంటలకు నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని నగర కమీషనర్ సిహెచ్. నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు ఈ సమావేశంలో పాల్గొననున్నారని తెలిపారు. గౌరవ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ, ఫైర్, ఎన్‌టిపిసిఎల్, వైద్య, ఆరోగ్య శాఖ మొదలైన స్థానిక అన్ని ప్రభుత్వ విభాగాల అధిపతులు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్, జెన్‌కో తదితర ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు, హెచ్‌కెఆర్‌రోడ్ వేస్ నగర గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, అన్ని మతాల పెద్దలు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ తదితర సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

# ఆరోగ్య తెలంగాణనే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

సైదాపూర్, ప్రభాత వార్త:

ఆరోగ్య తెలంగాణనే బిఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ ధ్యేయం అని ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆరోగ్య మహిళా పథకాన్ని సైదాపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రతి మహిళా ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యం అని నమ్మె నాయకుడు సిఎం కేసీఆర్ అని, ఆరోగ్య మహిళా పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య మహిళా పథకంలో 8 రకాల చికిత్సలు అందుబాటులో ఉంటున్నాయని, ఆరోగ్య మహిళా కేంద్రాల్లో నిపుణులైనా మహిళా సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ న్యూట్రిషన్‌కిట్, కేసీఆర్ కిట్, ఆరోగ్య మహిళా, గృహ లక్ష్మి, వి హబ్ వంటి పథకాలు దేశానికే ఆదర్శమని తెలిపారు. వైద్య సేవలు, అవసరమైన పరీక్షలు, మందులు కూడా ఉచితంగా ఇస్తారని, పేద, మధ్య తరగతి మహిళలందరి కోసం ఈ ఆలోచన అని, మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, అప్పుడు తెలంగాణ రాష్ట్రం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేసుకుని తదుపరి వైద్య సేవలను అందిస్తారని తెలిపారు. మహిళా కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చందా శ్రీనివాస్, వైస్ ఎంపిపి రావుల శ్రీధర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, ఎంపిడివో పద్మావతి, తహశీల్దార్ దూలం మంజుల, ఎంపిటిసిలు తొంటా ఒదెలు, చాంద్ పాషా, సర్పంచులు కాయిత రాములు, మ్యాకల శిరీష, ముకుందా రెడ్డి, కొత్త రాజిరెడ్డి, కందుల విజయ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

# పార్టీలకు అతీతంగా అందరికి మైనార్టీ బందు అందించాలి

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మైనార్టీ బందును పార్టీలకు అతీతంగా అర్హులైన మైనార్టీలందరికి అందించాలని టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జమీల్ అహ్మద్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మైనార్టీలు ఆర్థికంగా ఎద ్గటానికి వారికి మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ లోన్లు వెంటనే మంజూరు చేయాలని దీనికోసం ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మౌజం సహాబ్‌లకు అందించే గౌరవ వేతనం చెల్లించ పోవటంతో వారు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వారికి గౌరవ వేతనం చెల్లించే విధంగా చూడాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకే సంక్షేమ పథకాలను అందిస్తుందని ఇతర పార్టీల వారికి అందించటం లేదని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుపేద మైనార్టీ కుటుంబానికి మైనార్టీ కార్పోరేషన్ లోన్లు, మైనార్టీ బందు, గృహిణిలకు కుట్టుమిషన్లు అందించాలని జమీల్‌తో పాటు మైనార్టీ నాయకులు ఆజీంఖాన్, అయేషా ఫాతిమా ఆరిఫ్, శంషీర్, అబ్దుల్ అలీం, షమీమ్‌ఖాన్, సర్దార్‌ఖాన్, ఎజాజ్, షబ్బీర్, ఖాజామోయినోద్దీన్‌లు డిమాండ్ చేశారు.



# వృత్తివిద్యా కోర్సులు నేర్చుకున్న మహిళలకు పరీక్షల నిర్వాహణ

రామగిరి - ప్రభాతవార్త

2022-23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవాసమితి ఆర్జీ-3, ఏపిఎ ఆధ్వర్య ంలో రచ్చపల్లి పునరావాస కేంద్రంతో పాటు రత్నాపూర్, కల్వచర్ల, సెంటనరికాలనిలో మహిళలకు నిర్వహించిన వృత్తివిద్యా కోర్సులకు ఈనెల 14 గురువారం పరీక్షలు నిర్వహించ బడుతాయని ఆర్జీ 3 జిఎం సుధాకర్‌రావు తెలిపారు. సింగరేణి సేవాసమితి ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయం వారి ఆధ్వర్యంలో టైలరింగ్, మగ ్గం, బ్యూటీషియన్ సంబంధించిన కోర్సులు నేర్చుకున్న మహిళలుకు ఈ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కోర్సులు నేర్చుకున్న మహిళలు తప్పకుండా పరీక్షలకు హాజరుకావాలని ఆయన కోరారు.



# వీణవంక మండల అధ్యక్షులుగా చింతల శ్యామ్ సుందర్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల అధ్యక్షులుగా చింతల శ్యామ్ సుందర్ రెడ్డి మంగళవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు గంగాడి రాజిరెడ్డి నర్సింగాపూర్ గ్రామ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం శాలువాలతో చింతల శ్యామ్ సుందర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. కాగా మండల అధ్యక్షులుగా నా ఎన్నికకు సహకరించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ కి, సహకరించిన నాయకులందరికి శ్యాం సుందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీలం సురేందర్ రెడ్డి, హరీష్, రాచర్ల గణేష్, మందాల అనిల్ కుమార్, కిషోర్, శివ, మహేష్, రాజు పాల్గొన్నారు.



# పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్ బీసీలకు కేటాయించాలి

### బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కోరెపు సంపత్



**జూలపల్లి,ప్రభాతవార్త :**

పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఓదెల జెడ్పిటిసి గంట రాములు యాదవ్‌కి కేటాయించాలి.ఈ మేరకు మంగళవారం జూలపల్లి మండల కేంద్రంలో బిసి సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్ బీసీలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్‌లో తీర్మానం చేసినట్లు ప్రతి పార్లమెంటుకు రెండు నియోజకవర్గ స్థానాలు బీసీలకు కేటాయిస్తామని తీర్మానం చేశారు.పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా జనాభా కలిగిన బీసీలకు,అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓదెల జెడ్పిటిసి గంట రాములుయాదవ్‌కి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని వారు కోరారు. టికెట్ కేటాయిస్తే బీసీలు,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలు అందరూ కలిసి పార్టీలకు అతీతంగా గంట రాములుయాదవ్ గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజిరెడ్డి,దాడి కుమార్‌యాదవ్,అట్టేపల్లి మోహనయ్య,అమరగాని సాయిగౌడ్,పాటకుల నరేష్,రాజయ్య, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా వస్తువులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్



**సైదాపూర్, ప్రభాత వార్త:**

సైదాపూర్ మండల కేంద్రంలోని ఎంపిడివో ఆఫీస్ లో 33 స్పోర్ట్స్ కిట్ లను ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించుకున్నామని, గ్రామీణ యువత ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని నిజం చేస్తూ ఆరోగ్య తెలంగాణ దిశగా అనేక పథకాలను రూపకల్పన చేసుకున్నామని అందులో భాగంగా గ్రామీణ ప్రాంత యువతకు క్రీడల కోసం అన్ని రకాల క్రీడా వస్తువులను ప్రభుత్వం అందజేస్తుందని, వాటిని వినియోగించుకొని గ్రామీణ ప్రాంత యువత క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి రావుల శ్రీధర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చందా శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, బిల్ల వెంకట్ రెడ్డి, ఎంపిటిసిలు తొంట ఓదెలు, చాంద్ పాషా, సర్పంచులు కాయిత రాములు, మ్యాకల శిరీష, ముకుందా రెడ్డి, కందుల విజయ, కొత్త రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శి బదిలీని వెనుకకు తీసుకోవాలి



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు స్థానిక కార్యదర్శిని గ్రామ ప్రజలకు గ్రామ పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా బదిలీ చేయడం పై ఆగ్రహించిన గ్రామస్థులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సక్రమంగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రటరీని బదిలీ చేయడం సరికాదని, వెంటనే బదిలీ రిటన్ తీసుకోవాలని ఆదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. దానిలోభాగంగా మంగళవారం డిఎల్‌పిఓ వేణుగోపాల్, మండల అధికారి ఎంపివో వాజీద్, హరిపురం గ్రామంలో ప్రజల మధ్య అధికారి ఎంపివో వాజీద్ హరిపురం గ్రామంలో ప్రజల మధ్య గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ గ్యారవేణి నాగరాజు యాదవ్ మాట్లాడుతూ.... రాజకీయ ఒత్తిడితో గ్రామపంచాయతీ కార్యదర్శి బదిలీ చేయడం సరైంది కాదని ఆ విషయంలో గ్రామ ప్రజలు సర్పంచ్ ని అడుగుతే సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయాడని ఆరోపించారు. గ్రామంలో సక్రమంగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రటరీని బదిలీ చేయడం ఆపాలని అధికారులను ఉప సర్పంచ్ గ్యారవేణి నాగరాజ్ యాదవ్, గ్రామ ప్రజలు కోరారు. గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి విజయపాల్ రెడ్డి, వార్డు సభ్యులు అసరి మల్లీశ్వరి, సువర్ణ, పాలితం గట్టయ్య, సది, మటూరి రవి, కసారపు చిన్న ఐలయ్య, మకోటి ఓదెలు, తుమ్మల లక్ష్మయ్య, చంద్రయ్య, గుండేటి శంకర్, బేరం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వైద్యులు ఉచిత ఆపరేషన్లు చేయడం అభినందనీయం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఉచితంగా డాక్టర్ బి.ఎన్.రావు ఫౌండేషన్, విజేత హాస్పిటల్ డాక్టర్ ఏ.వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మోకాలు మార్పిడి చికిత్స చేయడం అభినందనీయం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని విజేత హాస్పిటల్‌లో నిర్దేపేద మహిళలకు ఉచిత మోకాలు మార్పిడి శాస్త్ర చికిత్స చేసిన విజేత హాస్పిటల్‌ను మంత్రి గంగుల కమలాకర్ సందర్శించారు. పేషెంట్ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లక్షలు విలువ చేసే అపరేషన్లు ఉచితంగా చేయడం అభినందనీయం అన్నారు. వైద్యులు సేవాధ్యకృథం కల్గి ఉండాలని ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఇలాంటి పౌండేషన్లు, కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటల్స్ ముందుకు వచ్చి వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్.రావు మాట్లాడుతూ.. విజేత హాస్పిటల్ ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం.డి.ఏ.వెంకట్‌రెడ్డికి ఆమె పరిస్థితి వివరించగా ముందుకు వచ్చి ఉచితంగా మోకాలు మార్పిడి శాస్త్ర చికిత్స చేశారని, వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈనెల 9 విజయవంతంగా మోకాలు మార్పిడి శాస్త్ర చికిత్స చేసి పేషంట్ మారుసటి రోజు నుండి తన పనులు తను చేసుకుంటుందని తెలిపారు. విజేత హాస్పిటల్ ఆధ్వర్యంలో శాస్త్ర చికిత్స చేయగా దానికి కావాల్సిన ఇంప్లాంట్స్‌ను డాక్టర్ బి.ఎన్.రావు ఫౌండేషన్ ఆధ్వరనంయలో అందజేశారని డాక్టర్ ఏ.వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్‌రావు, డాక్టర్ బి.ఎస్.రావు, కార్యదర్ణి డాక్టర్ జాన్సీ, విజేత హాస్పిటల్ డాక్టర్ నతీ రెడ్డి, డాక్టర్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# పంచాయతీరాజ్ ఉప కార్యాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి

**జూలపల్లి,ప్రభాతవార్త :**



పంచాయతీరాజ్ ఉప కార్యాలయం ప్రారంభం,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ ఉపకారాయలయ ంను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ మండలానికి సంబం ధించిన అన్ని గ్రామపంచాయతీల వ్యవహారాలన్నింటిని పంచాయతీరాజ్ ఉప కార్యాలయంలో పొందుపరాచలని అన్నారు. అనంతరం దేవనపల్లి లక్ష్మణ్,జూలపల్లి డబుల్ రోడ్లు నిర్మాణ అభివృద్ధి గురించి అడగగా ఎలాంటి సమాధానం ఇవ్వని ఎమ్మెల్యే దాసరి. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూసుకుంట్ల రమాదేవి,వైస్ ఎంపిపి మొగురం రమేష్,గిరీష్‌బాబు,బి దేవేందర్,ఏఈలు సుమలత, రాజశేఖర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా వస్తువులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీష్ కుమార్

**సైదాపూర్, ప్రభాత వార్త:**

సైదాపూర్ మండల కేంద్రంలోని ఎంపిడివో ఆఫీస్ లో 33 స్పోర్ట్స్ కిట్ లను ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించుకున్నామని, గ్రామీణ యువత ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని నిజం చేస్తూ ఆరోగ్య తెలంగాణ దిశగా అనేక పథకాలను రూపకల్పన చేసుకున్నామని అందులో భాగంగా గ్రామీణ ప్రాంత యువతకు క్రీడల కోసం అన్ని రకాల క్రీడా వస్తువులను ప్రభుత్వం అందజేస్తుందని, వాటిని వినియోగించుకొని గ్రామీణ ప్రాంత యువత క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి రావుల శ్రీధర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చందా శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, బిల్ల వెంకట్ రెడ్డి, ఎంపిటిసిలు తొంట ఓదెలు, చాంద్ పాషా, సర్పంచులు కాయిత రాములు, మ్యాకల శిరీష, ముకుందా రెడ్డి, కందుల విజయ, కొత్త రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల సమైక్య జనరల్ బాడీ సమావేశం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలోని మల్లిఖార్జున మండల సమాఖ్య కార్యాలయం (ఐకెపి) నందు మండల సమాఖ్య జనరల్ బాడీ సమావేశం అధ్యక్షురాలు ఆరెల్లి సుజాత సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 2022 - 23 ఆర్థిక సంవత్స రంలో సాధించిన ప్రగతి, అందించిన సేవలను చదివి వినిపించారు. అదే విధంగా ఆడిట్ నివేదికను ఆమోదించారు. 2023 - 24 భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా క్యాదాసి రజిత(కొలనూర్), ఉపాధ్యక్షురాలు పెర్క జ్యోతి (కనగర్తి), కార్యదర్శిగా తోట లలిత (కొలనూర్) సహాయక కార్యదర్శిగా మియాపూరం ప్రేమలత(కనగర్తి), కోశాధికారిగా ఇట్టం రాజమణి(జీలకుంట) లను ఎన్నుకున్నారు. పదవీ విరమణ చేసిన అధ్యక్షురాలిని శాలువాతో ఘనంగా సన్మానించారు.సమావేశానికి ఏపిఎం లతా మంగేశ్వరి, సిబిఓ ఆడిటర్ సదాశివ్, సిసిలు మారెల్ల శ్రీనివాస్, పాలితం మల్లయ్య, రాజకుమారి, విజయ, అకౌంటెంట్ భవాని, పవన్ కుమార్, గ్రామ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# గొప్ప పథకాలను అందిస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ

- 268 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రపంచంలో ఎన్నో దేశాలు, రాష్ట్రాలు ఉన్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, కేసీఆర్ కిట్ వంటి గొప్ప పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 268 మంది కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కూలీ పనులు చేసుకుంటు, కులవృత్తులను నమ్ముకున్న వారు ఉన్నారే కాని తాతలు, తండ్రులు సంపాదించిన ఆస్తులు కూడబెట్టుకోని ఉన్నవారు లేరని అన్నారు. కుటుంబంలో కూతురి పెండ్లికి తల్లి తండ్రులు ఏమాత్రం వెనకాడకుండా అప్పులు చేసి ఆస్తులు కుదవ పెట్టి మరి పండ్లిలు చేస్తుంటారు. చేసిన అప్పులు తీర్చలేక అప్పుకు అప్పు మిత్తికి మిత్తి పెరిగి తమ ఆస్తులను వదులుకుంటారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత ఇలాంటి స్థితి తెలంగాణలో కనబడకుడదని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పేదింటి ఆడపడుచుకు మేనమామగా మారి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకం ద్వారా లబ్ధిదారులకు రూ.1,00,116లను అందిస్తున్నారు. బిడ్డ పెండ్లితో ఆగిపోకుండా తొలుసూరు కాన్పు క్రింద కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టి 16 రకాల వస్తువులతో పాటు మగబిడ్డ జన్మిస్తే 12 వేలు, ఆడబిడ్డ జన్మిస్తే 13వేలను అందిస్తున్నారన్నారు. రాష్ట్ర అవిర్భావానికి పూర్వం పక్కనే నీళ్లున్న కిలోమీటర్ల కొద్ది బిందెలతో నడిచి వెళ్లి చెలిమెల ద్వారా నీళ్లుతోడుకుని వచ్చే దీనస్థితి ఉండేదని, పూర్తిగా గుడ్డిదీపంగా ఉండే తెలంగాణను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వెలుగుజిలుగులతో కాంతివంతంగా మారి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రజల కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి మీ అందరు మంచి మనస్సుతో ఆశీర్వచనాలను అందించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో చివరగా 75 మంది గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులకు క్రమబద్ధీకరణ ఉత్తర్వులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, నగర మేయర్ వై.సునీల్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఒ శ్రీలత, డిపిఒ వీరబుచ్చయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి గంగుల



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** 19వ డివిజన్‌లోని బస్తీ దావఖానలో ఆరోగ్య మహిళా కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ విచ్చేసి, ప్రారంభించారు. డివిజన్ మహిళలు ఆరోగ్యమే మన శ్రేయస్సు అని, ఈ ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు సంబంధించిన అన్ని ఆరోగ్య సమస్యలపైన వైద్య అధికారులు, సిబ్బందితో మీకు ఎల్లవేళలా బస్తి దవాఖనలో అందుబాటులో ఉంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గోపి, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, 18వ డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్, 19వ డివిజన్ కార్పొరేటర్ ఏదుల్ల రాజశేఖర్, డీఎం అండ్ హెచ్ఒ లలితా దేవి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ జువేరియా, వైద్య సిబ్బంది, డివిజన్ మహిళలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనర్‌ను కలిసిన ఆర్జీ I జీఎం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీని సింగరేణి ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా ఆర్జీ 1లో ఉన్నటువంటి గనులు వాటి ఉత్పత్తి, భూ సేకరణ, పారిశ్రామిక సంబంధాలు తదితర విషయాలను వారికి వివరించారు. దీనికి రామగుండం పోలీస్ కమీషనర్ స్పందిస్తూ మైనింగ్ పనులకు ఎలాంటి అవరోధాలు లేకుండా తమ సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం తదితరులున్నారు.

## మచ్చుపేటను సందర్శించిన జిల్లా మలేరియా అధికారి



ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామాన్ని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాజమౌళి మంగళవారం సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న క్యాంప్‌ను ఆయన సందర్శించారు. సర్పంచ్, గ్రామ కార్యదర్శితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ నాలాలు, డ్రైనేజీ వాటర్, పరిసరాల పరిశుభ్రతపై పరిశీలించారు. నీటి నిల్వలు, దానిలో పెరుగుతున్న లార్వా వాటి గురించి అవగాహన కల్పించారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ చేసుకోవద్దని, నీటిలో దోమ గుడ్లు పెరుగుతాయని, దీని ద్వారా వందల లార్వా తయారై దోమలుగా అభివృద్ధి చెందుతాయని, తద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధులు వస్తాయని తెలిపారు. అందరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆయన వెంట అసిస్టెంట్ మలేరియా అధికారి ఉమా మహేశ్వర రావు, ఎఎన్ఎం శోభారాణి, ఎఎంఎల్ హెచ్‌పి దీప్తి, ఆశా వర్కర్లు లత, కల్పన, రజిత, శశికళ తదితరులున్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** పోలీసులు నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ తనిఖీ చేశారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో నమోదవుతున్న కేసుల వివరాలు, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్, పెండింగ్ ట్రయల్స్ ఉన్న సిడి ఫైల్స్, గ్రేవ్ కేసుల్లో ఉన్న సిడి ఫైల్స్‌ను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విలేజ్ పోలీస్ అధికారి తనకు కేటాయించిన గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. సర్కిల్ పరిధిలోని అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి నేరాలను తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ విచారణ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని తద్వారా నేరాలను అదుపు చేయవచ్చని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. రాబోయే పండుగలు, ఎన్నికల సందర్భంగా సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధి గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. అలాగే అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పాత నేరస్తులపై, రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలన్నారు. ఈ తనిఖీల్లో రూరల్ సిఐ సదన్ కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## రైతులకు నూతన రుణాల పంపిణీ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతు రుణ మాఫీ, నూతన రుణాల పంపిణీ అంశంపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో లక్ష రూపాయల రుణ మాఫీ జరిగిన రైతులందరికీ ప్రణాళికబద్ధంగా నూతన రుణాలు పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతు రుణ మాఫీ, నూతన రుణాల పంపిణీపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమీక్షించారు. సెప్టెంబర్ చివరి వరకు రుణ మాఫీ జరిగిన ప్రతీ ఒక్క రైతుకు నూతన రుణాలు అందించాలని అన్నారు. 161 మంది రైతు ఖాతా వివరాలను క్షేత్ర స్థాయిలో సేకరించాలని సూచించారు. రైతు రుణ మాఫీపై సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోహెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి బ్యాంక్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు నూతన రుణాల పంపిణీ వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, ఉద్యానవ శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు తదితరులున్నారు.

# కుక్కలు బాబోయ్..కుక్కలు

- కోనరావుపేటలో కుక్కల దాడిలో బాలుడికి తీవ్రగాయాలు
- నియంత్రించడంలో అధికారులు విఫలం - గతంలో దాడులు చేసిన సంఘటనలు
- బెంబేలెత్తుతున్న స్థానికులు



కోనరావుపేట,ప్రభాతవార్త: చిన్నారుల పై కుక్కల దాడులతో ప్రజలు భయాందోళనలకు గురిఅవుతున్నారు. రోడ్డు వెంట నడిచేందుకు సైతం ప్రజలు జంకుతున్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో సోమవారం రాత్రి కుక్కల దాడిలో బాలుడు తీవ్రంగా గాయపడ్డారు. ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగరాజు అనే బాలుడు ఇంటికి సమీపంలో ఉన్న కిరాణం దుకాణంకు సరుకుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా, ఒక్కసారిగా నాగరాజు పై కుక్కలు దాడికిపాల్పడ్డాయి. దీంతో నాగరాజు కేకలు వేయడంతో అక్కడ ఉన్న వారు వాటిని తరిమి వేశారు. కానీ అప్పటికే తన ఎడమ చేతికి తీవ్రగా గాయాలు చేశాయి. గాయపడ్డ బాలుడిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించారు. అయితే గతంలో స్థానిక ఎంపీటీసీతో పాటు మరో ఐదుగురి పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అప్పటి నుంచి గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉన్నాయి. వాటిని నివారించేందుకు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికి, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే తిరిగి నాగరాజు పై కుక్కలు దాడి చేశాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటేనే ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో కుక్కల బెడద ఉందనీ, వాటిని నియంత్రించేందుకు అధికారులు కట్టుదిట్టమైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించగా, ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. నూతనంగా మూడు పిహెచ్‌సిలలో ఆరోగ్య మహిళా కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేకంగా మహిళలకు ఆరోగ్య సేవలు, 8 విభాగాల్లో పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఆరోగ్య మహిళా కేంద్రాల పట్ల ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. డయాగ్నోస్టిక్ హబ్ ద్వారా ఉచితంగా 134 రకాల పరీక్షల నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.